## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 240 | శనివారం 09- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2/-

## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్
తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.
సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

### తమిళనాడులో విజయ్‌కు లైన్ క్లియర్..

# సంఖ్యా బలం రెడీ..



**చెన్నై: మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** **తమిళ నాడులో టీవీకే ప్రభుత్వం** ఏర్పాటుపై తలెత్తిన ఉత్కంఠకు తెరపడనుంది. తగినంత సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ ఆర్లేకర్‌ను మరోసారి విజయ్ కలుసుకోనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. వీసీకే, సీపీఎం, సీపీఎం పార్టీలు టీవీకేకు మద్దతు ప్రకటించాయని, మద్దతు లేఖలు తీసుకుని గవర్నర్‌ను కలుస్తారని ఆ వర్గాలు వెల్లడించాయి. బుధ, గురువారాల్లో గవర్నర్‌ను విజయ్ కలిశారు. అయితే సంఖ్యాబలంతో రావాలని గవ్నరర్ సూచించడంతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటులో జాప్యం తలెత్తింది. టీవీకే బలంపరంగా చూస్తే ఆ పార్టీకి విజయ్ గెలిచిన రెండు నియోజకవర్గాలతో సహా 108 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ప్రకటించడంతో ఆ బలం 113కు చేరింది. టీవీకే బలనిరూపణకు మరో ఆరు సీట్లు అవసరం. టీవీకే భవితవ్యాన్ని నిర్దేశించే బలం వీసీకే, సీపీఐ, సీపీఎం చేతుల్లో ఉంది. వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఈ పార్టీలు టీవీకేతో జతకడితే సింపుల్ మెజారిటీతో టీవీకే ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమవుతోంది. ఈ నేపథ్యంలో సీపీఐ వర్కింగ్ కమిటీ, సీపీఎం రాష్ట్ర కమిటీ టీవీకేకు మద్దతు ప్రకటించినట్టు తెలుస్తోంది. వీసీకేకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా మద్దతు ప్రకటించినట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన ఈ మూడు పార్టీలు తుది ప్రకటన చేయనున్నాయి.

# బెంగాల్‌లో చారిత్రక ఘట్టం..

## నేడు సీఎంగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం

**కోల్‌కతా, మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. ఇవాళ (శుక్రవారం) కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో సువేందు అధికారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ప్రమాణస్వీకారానికి సర్వం సిద్ధం**

నేడు మే 9, 2026 (శనివారం) ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్ లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

**ఇద్దరు డిప్యూటీ సీఎంలు?**

పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేతకు (బహుశా అగ్నిమిత్ర పాల్) కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.

**విజయ్‌లాగే సువేందు కూడా..**

తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల (భవానీపూర్, నందిగ్రామ్) పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు



ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. రేపు ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది.

# కలెక్టర్లు, అధికారులు

## క్షేత్రస్థాయి పర్యటన చేయాలి: సీఎం చంద్రబాబు



**అమరావతి, మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జిల్లాల కలెక్టర్లు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించడం కోసం కలెక్టర్లు, ఉన్నతాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ప్రభుత్వం మెమో జారీ చేసింది. ఈ మెమోలో కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు నెలకు నిర్దేశిత రోజులు ఫీల్డ్‌లో గడపాలని స్పష్టం చేసింది. ప్రతి శుక్రవారం కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ప్రత్యేకంగా ఆదేశించింది. కార్యదర్శులు నెలకు

2లో



## పెన్షన్స్‌పై ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకురాబోతుంది: ఎంపీ శివనాథ్

**విజయవాడ, మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పెన్షన్స్‌పై తమ ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకురాబోతుందని తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని చెప్పుకొచ్చారు. తాము హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు అన్ని

2లో

## కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు: మంత్రి సత్యకుమార్

**అమరావతి, మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా వీటి నిర్వహణ చేపడతాయని తెలిపారు. ఇప్పటికే కూటమి పాలనలో 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. అదనపు డయాలసిస్ కేంద్రాలతో కలిపి మొత్తం 73 కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి అందుబాటులోకి వచ్చాయని మంత్రి సత్యకుమార్ వివరించారు. 'ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో (జిల్లా, ప్రాంతీయ,



సామాజిక) 61 కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి

2లో

# ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో

## మంత్రి అచ్చెన్నాయుడు సరికొత్త రికార్డ్



**అమరావతి, మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సరికొత్త రికార్డు సృష్టించారు. గంటల వ్యవధిలోనే భారీ సంఖ్యలో ఫైళ్లను పరిష్కరించడం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకతకు కొత్త ప్రమాణాలు నిర్దేశించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడి పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ-ఫైళ్ల క్లియరెన్స్ సమయాన్ని 5 గంటల నుంచి 2

2లో

### బుడగ జంగాలకు ఎస్సీ ప్రయోజనాలు..

# సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ సంక్షేమ శాఖలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, హౌసింగ్ వంటి అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీ, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీలకు కలిగే ప్రతి లబ్ధిని బుడగ జంగాలకు వర్తింప చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు

2లో

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు: మంత్రి సత్యకుమార్

చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వివరించారు.

ఇక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2,721పైగా డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారు.

# కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయాలి: సీఎం చంద్రబాబు

కనీసం 3 రోజులు, శాఖాధిపతులు 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మెమోలో పేర్కొన్నారు. ఫీల్డ్ విజిట్‌ను అధికారులు.. ఆర్టీజీఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తమ సందర్శన తేదీ, గ్రామం/పట్టణం, పరిశీలన వివరాలు, గుర్తించిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదుపరి ఫాలో అప్ వంటి అన్ని వివరాలను అప్‌లోడ్ చేయాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అధికారులకు వచ్చిన ఫిర్యాదులను కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. వాటిని ఎన్ని రోజుల్లో పరిష్కరించారన్న విషయాన్ని ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ద్వారా ప్రభుత్వం పరిశీలించనుంది. ఈ చర్యతో ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# పెన్షన్స్‌పై ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకురాబోతుంది: ఎంపీ శివనాథ్

ఒక్కొక్కటిగా అమలు చేశామని వెల్లడించారు. ప్రజలంతా ఇది మంచి ప్రభుత్వమని అంటున్నారని తెలిపారు. ఈరోజు (శుక్రవారం) విజయవాడలోని 45వ డివిజన్ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంపీ శివనాథ్ పాల్గొని మాట్లాడారు. జగన్ హయాంలో నేతలు, అధికారులు ఎవరు ప్రజల దగ్గరకు వెళ్లింది లేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సూచనల మేరకు ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగుతుందని ఎంపీ శివనాథ్ వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. విజయవాడలోని అన్ని సమస్యలను జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులం కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఆయా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని తెలిపారు. జీవో నంబర్ 30ను తీసుకువచ్చి ప్రతి ఒక్క లబ్దిదారుడుకి రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. విజయవాడలో డ్రైనేజీ, కొండ ప్రాంత ప్రజల సమస్యలు త్వరలో పరిష్కారం కాబోతున్నాయని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

# ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు సరికొత్త రికార్డ్

గంటల 49 నిమిషాలకు తగ్గించడం ద్వారా అచ్చెన్నాయుడు రికార్డు సాధించారు. భారీగా ఫైళ్లు వచ్చినా వేగవంతంగా డిస్పోజ్ చేస్తున్నారు మంత్రి.ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే తన లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ-గవర్నెన్సు అమలులో వ్యవసాయ శాఖ ముందంజలో ఉందని అధికారులు తెలిపారు. మంత్రి నాయకత్వంలో వ్యవసాయ శాఖ సాధిస్తున్న పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌ను రోజుల నుంచి గంటల వ్యవధిలోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రభుత్వ యంత్రాంగంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్ వ్యవస్థ చురుకుదనాన్ని పెంచుతోంది. మంత్రి అచ్చెన్నాయుడు ఫైళ్ల క్లియరెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ ఓపికకు మెచ్చుకోవాలి




**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గంలో 100 గ్రామాలు తిరగాలని, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ప్రజలందరినీ కలుసుకోవాలని, నిత్యం ప్రజలతోనే ఉండాలన ఎమ్మెల్యే మనస్తత్వాన్ని నియోజకవర్గంలో ప్రజలు ప్రతి ఒక్కరు మెచ్చుకుంటున్నారు. గతంలో ఏ ఎమ్మెల్యేలు ఈలాంటి వినూత్న కార్యక్రమం చేపట్టలేదని ప్రజలు అంటున్నారు. పెదకూరపాడు నియోజకవర్గాన్ని తనదైన శైలిలో అభివృద్ధి పథంలో తీసుకుపోతూ నిత్యం నియోజకవర్గంలో ప్రజలతోనే ఉంటూ ఎమ్మెల్యే ప్రజాభిమాని చురగోన్నారు ఇలాంటి ఎమ్మెల్యేనే పెదకూరపాడు నియోజకవర్గంలో మరలా మరలా గెలవాలని ప్రజలు అంటున్నారు.

# బుడగ జంగాలకు ఎస్సీ ప్రయోజనాలు.. సీఎం చంద్రబాబు ఆదేశం

జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్ధిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉందని.. దీనిపై కేంద్రంతో మాట్లాడతామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడ గజంగాలకు వర్తించేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనం అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని.. హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్‌లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామికవాడ సిద్ధం అవుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. లైవ్ లీ హుడ్ హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలని సూచించారు. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లిలో 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్ ప్రవేశాలు ప్రారంభం




**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** కేంద్రియ విద్యాలయం సత్తెనపల్లి లో 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్ ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైంది. విజ్ఞాన శాస్త్ర రంగంలో ఉత్తమ విద్యను అభ్యసించి తమ భవిష్యత్తుకు కొత్త దిశను ఇవ్వాలని ఆశించే విద్యార్థులకు కేంద్రీయ విద్యాలయం సత్తెనపల్లి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోంది. ఈ విద్యాలయం తమ ఉన్నత విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణతో కూడిన వాతావరణం మరియు ఆధునిక సౌకర్యాల కోసం ప్రత్యేక గుర్తింపు పొందింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఆధునిక ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బయాలజీ ప్రయోగశాలలు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, కంప్యూటర్ ల్యాబ్, సమృద్ధిగా ఉన్న గ్రంథాలయం మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బృందం అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రయోగాత్మక మరియు ప్రాయోగిక బోధనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. తద్వారా విద్యార్థులు భవిష్యత్తు పోటీ పరీక్షలు మరియు ఉన్నత విద్యకు సన్నద్ధమవుతరు. పాఠశాలలోని ప్రశాంతమైన, ప్రేరణాత్మకమైన మరియు విలువలతో కూడిన వాతావరణం విద్యార్థులను విద్యతో పాటు క్రమశిక్షణ మరియు నైతిక విలువల వైపు కూడా ప్రోత్సహిస్తుంది. అదనంగా క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఎగ్జిబిషన్‌లు మరియు వివిధ సహపాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతుంది. పాఠశాల యాజమాన్యం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు త్వరగా పాఠశాలకు వచ్చి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరుతోంది. పరిమిత సీట్ల ఆధారంగా ప్రవేశాలు కల్పించబడతాయి. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించండి..





# సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో,తాడికొండ నియోజకవర్గంలో డ్వాక్రా యానిమేటర్లకు ఆండ్రాయిడ్ మొబైల్స్ పంపిణీ చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తాడికొండ నియోజకవర్గంలోని 4మండలాలకు కలిపి 160 మంది డ్వాక్రా యానిమేటర్లకు మొత్తం 24, లక్షల విలువ గల ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. మహిళా సాధికారత దిశగా మరో ముందడుగు వేస్తూ, గ్రామీణ స్థాయిలో పని చేసే డ్వాక్రా యానిమేటర్లను సాంకేతికంగా సశక్తం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు.

# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే నా ధ్యేయం

**: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు**



**ది 08 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్).** బాపట్ల నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గల 'నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' (పి-4) కార్యాలయంలో 'ప్రజా దర్బార్' (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. అనారోగ్యం సైతం లెక్కచేయకుండా బాపట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి, గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత సమస్యలతో పాటు, గ్రామాలలోని మౌలిక వసతుల సమస్యలను ఆయన సావధానంగా విన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, అర్జీలపై సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చడమే ఈ ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.

# 79 వ రోజు ఊటుకూరులో ప్రజల వద్దకు ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** కోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో 79 వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్ . ముందుగా ఊటుకూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి వేగుంట రాణి ఎమ్మెల్యేని సాదరంగా గ్రామానికి ఆహ్వానించారు . కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుండి వివిధ సమస్యల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు . అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని ఎప్పటికప్పుడు చంద్రబాబు గారితో లోకేష్ బాబు గారితో తెలియజేస్తున్నానని తెలిపారు . మన నియోజకవర్గంలో పట్ల చంద్రన్న లోకేష్ బాబు అభివృద్ధికి సహకరించడానికి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. నాయకులు సీనియర్ మహిళా నేత రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి శ్రీమతి వేగుంట రాణి, ఊటుకూరు వాటర్ స్కీమ్ అధ్యక్షులు సురేష్ కుమార్, సీనియర్ నాయకులు కొండవీటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సంస్థ వారి సమాజ సేవలు అజరామరం

## : జిల్లా సంయుక్త కలెక్టర్ భావనా వశిష్ట



**తేది 8 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** రెడ్ క్రాస్ సంస్థ మానవాళికి అందించే సేవలు అజరామరం అని జిల్లా సంయుక్త కలెక్టర్, జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ చైర్మన్ భావనా వశిష్ట అన్నారు. శుక్రవారం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ అధినేత సర్ జీన్ హెన్రీ డ్యూనాంట్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సర్ జీన్ హెన్రీ డ్యూనాంట్ వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా రెడ్ క్రాస్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. మానవతా సేవలకు అంకితమైన రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సంస్థల సేవలను గుర్తు చేసుకునే ప్రత్యేక రోజని ఆమె అన్నారు. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సేవలు అందించడంలో రెడ్ క్రాస్ సంస్థలు విశేష పాత్ర పోషిస్తున్నాయని ఆమె అన్నారు. జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ విభాగాలు పిల్లలు మరియు యువతను సేవా సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈ విభాగం యువతను దేశానికి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన నైతిక విలువలను మరియు నీతిని వారిలో పెంపొందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణభట్టు మాట్లాడుతూ సర్ జీన్ హెన్రీ డ్యూనాంట్ 1828 వ సంవత్సరము మే 8న స్విట్జర్లాండ్ లో జన్మించారని వారు ఒక వ్యాపారవేత్త మరియు సామాజిక కార్యకర్త మాత్రమే కాక సమాజ సేవలో ఒక ప్రత్యేక పునాది వేశారని ఆ పునాదే ఈ రెడ్ క్రాస్ సంస్థ అని అన్నారు. 1859 లో ఫ్రాన్స్ మరియు ఆస్ట్రియా మధ్య సల్ఫేరినో జరిగిన ఒక భయంకరమైన యుద్ధంలో దాదాపు 40 వేల మంది సైనికులు గాయపడగా చాలామంది మరణించారని, మరణించిన గాయపడిన మరణిస్తున్న సైనికులను చూసి వారి దుస్థితికి ఆయన చెలించిపోయి వారికి సేవ చేయాలనే దృక్పథంతో 1863 లో జాతీయ రెడ్ క్రాస్ సంస్థను స్థాపించారని ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సంస్థలు ఏర్పడి మానవతా సేవలు అందిస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థలు మానవత్వం, నిష్పక్షికత, స్వతంత్రత, స్వచ్ఛంద సేవా మరియు విశ్వవ్యాప్తత అనే ఏడు ప్రధాన అంశాలతో పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయం లో జరుగుచున్న 7వ జిల్లా కలెక్టర్ల సదస్సు లో ముఖ్యమంత్రి కి వివరించిన రెండవ రోజు అంశములు

**ది 08 మే 2026 (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న 7వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజు జరిగిన సమావేశంలో ఈ–ఆఫీస్, ఆర్టీజీఎస్, ఫైళ్ల పరిష్కారం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) మరియు డేటా ఆధారిత పాలన, అవేర్, డేటా లేక్ తదితర అంశాలపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ డ కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో డేటా ఆధారిత పాలనను మరింత బలోపేతం చేసే దిశగా ఈ–ఆఫీస్, ఆర్ టి జి ఎస్, అవేర్ 2.0, డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్, ఏఐ–ఎనేబుల్డ్ పి జి ఆర్ ఎస్, సిసిటివి360, డ్రోన్ టెక్నాలజీ, డిజివెరిఫై వంటి సాంకేతిక ఆధారిత వ్యవస్థల పురోగతి, లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలపై ఈ సదస్సులో సమగ్ర చర్చ జరిగింది.

ప్రభుత్వ శాఖల్లో ఈ–ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కార వేగం గణనీయంగా పెరిగిందని, గతంలో సగటున ఆరు రోజులు పట్టే ఫైల్ డిస్పోజల్ ప్రస్తుతం రెండు రోజులకు తగ్గిందని వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో కేవలం 10 గంటల్లోనే సుమారు 3,870 ఫైళ్లను పరిష్కరించినట్టు తెలియజేయగా, ముఖ్యమంత్రి అభినందించారు.అవేర్ 2.0 ద్వారా వాతావరణ, జలవనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, మత్స్యశాఖ, విపత్తు నిర్వహణ తదితర రంగాలకు సంబంధించి 67 వినియోగ సందర్భాలు (యూజ్ కేసెస్) అమలులో ఉన్నాయని వివరించారు. ఉపగ్రహాలు, రాడార్లు, సెన్సర్లు ఆధారంగా ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ప్రాణనష్టం, ఆర్థిక నష్టాన్ని తగ్గించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 2025 జూన్––డిసెంబర్ కాలంలో మొత్తం విపత్తు మృతుల్లో 53 శాతం తగ్గుదల నమోదైందని, ముఖ్యంగా వరద మృతులు 75 నుంచి 12కు తగ్గి 84 శాతం తగ్గుదల సాధించబడిందని వెల్లడించారు. తుఫాను “మోంథా” సమయంలో కేవలం 3 మృతులతో చరిత్రాత్మక కనిష్ఠ స్థాయి నమోదైందని తెలిపారు. అయితే మెరుపు ప్రమాదాల్లో మార్పు రాకపోవడంతో నాలుగు జిల్లాల్లో రూ 11.77 కోట్ల వ్యయంతో ఎంపిఎల్ ఎస్ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా మత్స్య సంపద ఉత్పత్తి 1.47 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.54 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగినట్టు తెలిపారు.

డేటా లేక్ ద్వారా వివిధ శాఖల డేటాను సమగ్రంగా అనుసంధానించి, అర్హుల గుర్తింపు, డూప్లికేట్ లబ్ధిదారుల తొలగింపు, సంక్షేమ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వివరించారు. ఇప్పటివరకు 13 కీలక వినియోగ సందర్భాల ద్వారా వేలాది డేటా లోపాలను గుర్తించి, పింఛన్లు, రేషన్ కార్డులు, విద్య, విద్యుత్, మహిళా సంక్షేమం వంటి రంగాల్లో వందల కోట్ల రూపాయల ఆదా సాధ్యమయ్యే అవకాశాన్ని గుర్తించామని తెలిపారు.” ఉదాహరణకు, రేషన్ కార్డుల్లో మరణించిన లబ్ధిదారుల తొలగింపుతో సంవత్సరానికి ?37.92 కోట్ల ఆదా, ఎస్ఈఆర్పి లబ్ధిదారుల డేటా లోపాల గుర్తింపుతో రూ 90.96 కోట్ల పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. రాబోయే దశలో ఆరోగ్య పర్యవేక్షణ, వ్యాధి వ్యాప్తి అంచనా, సహజ వ్యవసాయం, కార్మిక సంక్షేమం వంటి 15 కొత్త వినియోగ సందర్భాలను అమల్లోకి తీసుకురానున్నట్టు తెలిపారు.

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం 1039 సేవలు అందుబాటులో ఉండగా, 3.09 కోట్ల సెషన్లు నమోదయ్యాయని, అందులో 1.83 కోట్ల విజయవంతమైన సేవల వినియోగం చోటుచేసుకుందని వెల్లడించారు. గ్రామ మరియు వార్డు స్థాయిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల ద్వారా 28.92 లక్షల మందికి డిజిటల్ సేవలపై అవగాహన కల్పించామని తెలిపారు. అయితే కొన్ని జిల్లాల్లో ఈ




సేవల వినియోగం తగినంత స్థాయిలో లేదని, రానున్న మూడు మాసాల్లో 90 శాతం మరియు ఈ ఏడాది డిశంబరు లోపు అన్ని జిల్లాల్లో శతశాతం టెక్నాలజీ అడాప్షన్ జరిగేలా ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఏఐ–ఎనేబుల్డ్ పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఏఐ ఆధారిత విశ్లేషణ, వాయిస్ ఆధారిత ఫిర్యాదు స్వీకరణ, రాజ= ఆధారిత డిజిటైజేషన్ వంటి సదుపాయాలు జూన్ 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఇదే విధంగా ప్రభుత్వ అధికారుల కోసం ఏఐ ఆధారిత డిజిటల్ పర్సనల్ అసిస్టెంట్‌ను జూన్ 30 నాటికి అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు.

ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే గ్రీవెన్సు డేతో పాటు ప్రతి శుక్రవారం ఒక నియోజక వర్గాన్ని సందర్శించి గ్రీవెన్సు ను స్వీకరించి వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

సిసిటివి360 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకుపైగా కెమెరాలను అనుసంధానం చేసి, 10 వేలకుపైగా కెమెరాల్లో విశ్లేషణ సామర్థ్యాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. గత ఆరు వారాల్లో 65 కేసుల పరిష్కారం, 22 దొంగిలించిన వాహనాల స్వాధీనం, 23 మంది అదృశ్యుల గుర్తింపు, 6 మంది నేరస్థుల అరెస్టు సాధ్యమైనట్టు వెల్లడించారు.

డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని వ్యవసాయం, ఆరోగ్యం, గనుల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసింగ్ తదితర రంగాలకు విస్తరించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ వారం వరకు 3508 డ్రోన్ ఫ్లయింగ్ గంటలు నమోదయ్యాయని, అందులో 3233 గంటలు పర్యవేక్షణ, నేర నియంత్రణ కార్యకలాపాలకు వినియోగించామని వివరించారు. డ్రోన్ సిటీ స్థాపన ద్వారా రాష్ట్రాన్ని డ్రోన్ తయారీ మరియు ఆవిష్కరణ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

ఏపి డిజివెరిఫై ద్వారా ప్రభుత్వ ధృవపత్రాల బ్లాక్‌చైన్ ధృవీకరణ వ్యవస్థను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 35 రకాల ధృవపత్రాలు ఈ వేదికతో అనుసంధానించబడ్డాయని, అన్ని శాఖల ధృవపత్రాలను సమగ్రంగా అనుసంధానించడం తదుపరి లక్ష్యమని పేర్కొన్నారు.

పిజిఆర్ఎస్ వ్యవస్థలో గత మూడు నెలల కాలంలో 1.63 లక్షల వ్యక్తిగత ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో 93 వేలకుపైగా పరిష్కరించబడినట్టు తెలిపారు. వ్యక్తిగత ఫిర్యాదులలో 85 శాతం, సామూహిక ఫిర్యాదులలో 86 శాతం సంతృప్తి స్థాయి నమోదైందని వెల్లడించారు. జిల్లాల వారీగా పెండింగ్ ఫిర్యాదులు తగ్గించి, ప్రజా సంతృప్తిని మరింత పెంచే దిశగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పి4 ని కూడా ఈ పిజిఆర్ఎస్ వ్యవస్థతో ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు.

# భార్యను హత్య చేసిన భర్తకు యావజ్జీవ జైలు

**మే 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మండలంలోని అన్నవరం పోలీసు స్టేషన్ పరిధి పూతికమెట్ట గ్రామంలో భార్యను హత్య చేసిన భర్తకి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ విశాఖపట్నం జిల్లా న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తీర్పు ఇచ్చారని స్థానిక సీఐ ఎం. వినోద్‌బాబు తెలిపారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తమ్మంగుల పంచాయతీ పూతికమెట్ట గ్రామానికి చెందిన కొర్ర కోనెతో అదే గ్రామానికి చెందిన కొర్ర రామారావుకి




# రాష్ట్ర సచివాలయంలో కొనసాగుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశం నందు ముఖ్యమంత్రి ప్రశంసలు మరియు సూచనలు

**ది 08 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్).** అమరావతి రాష్ట్ర సచివాలయం లో కొనసాగుతున్న రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నందు ఈ–ఫైళ్ల క్లియరెన్స్, అవేర్, డేటా లేక్ వంటి అంశాలపై రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడం పై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇ–ఫైళ్ల క్లియరెన్స్ లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలకు సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో ఫైళ్లను డిస్పోజ్ చేసిన సీఎస్ యి ప్రసాద్ కు ముఖ్యమంత్రి అభినందించారు. ఫైళ్ల క్లియరెన్స్ లో వెనుకబడిన పలువురు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లకు వేగం పెంచాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుల్లో స్వయంగా సీఎం పర్యవేక్షణతో ఫైళ్ల డిస్పోజల్లో స్పష్టమైన మార్పు కనిపించిందన్నారు. గత మూడు నెలలతో పోల్చుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ సమయం 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గిందని ఐటీ సెక్రటరీ తెలియచేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సూచనలిచ్చారు...

- ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయి.
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశం.
- సీఎస్, సెక్రటరీలు, హెచ్వోడీలు మొదలుకుని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి.
- మ్యానువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యం.
- 24 గంటల్లోపు ఇ–ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలి.
- ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నాం.
- జిల్లాల్లో ఇ–ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించండి.
- జిల్లా స్థాయిలో, హెచ్ఓడీలు తప్పనిసరిగా ఇ–ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలి.
- ప్రజలకు సేవలందించే విషయంలో వినూత్న ఆలోచనలతో పాటు... మరింత మెరుగైన పాలనకూ కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలి.

# ఏపీలో ఎస్సీల్లోకి మరో కులం చేరిక..

## ప్రయోజనాలను వర్తింపజేయాలని ఆదేశించిన ముఖ్యమంత్రి



**తేది 08 మే 2026 . (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్).** బుడగజంగాలను ఎస్సీలలో చేర్చాలనే డిమాండ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పటి నుంచో ఉంది. ఈ విషయంపై ఏపీ ప్రభుత్వం గతేడాది అసెంబ్లీ వేదికగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. అయితే అక్కడి నుంచి ఇంకా అనుమతులు రాలేదు. మరోవైపు బేడ జంగం మరియు బుడగజంగాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచార జాతిగా జీవిస్తున్నారు. ఊరూరా తిరుగుతూ సంచార జీవితం గడిపే వీరిని షెడ్యూల్ కులాలలో చేర్చాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ఈ క్రమంలోనే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ఆంశంపై రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ జేసీ శర్మ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ సైతం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వీరిని ఎస్సీల్లోకి చేర్చే అంశంపై అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో బుడగజంగాలను ఎస్సీలలో చేర్చే విషయంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సచివాలయం వేదికగా రెండో రోజు జిల్లా కలెక్టర్ల సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న చంద్రబాబు ఈ విషయాన్ని కలెక్టర్లకు వివరించారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చేలోపు రాష్ట్రంలోని బుడగ జంగాలకు ఎస్సీ ప్రయోజనాలను వర్తింపజేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉద్యోగాలు మినహా ఎస్సీ సామాజికవర్గ ప్రజలకు వర్తించే అన్ని ప్రయోజనాలను కూడా బుడగజంగాలను కల్పించాలని ఆదేశించారు.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

ప్రకాశం

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 160 శనివారం 09- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## వైసీపీ నేత సయ్యద్ సుభానిని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ..



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా.....**తర్లుపాడు మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామం నందు తర్లుపాడు మండలం వైసిపి మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ సుభాని కుమారుడి హకీక కార్యక్రమం గురువారం నాడు అంగరంగ వైభవం గా జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.. ఈ నేపథ్యంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ సుభాని కుమారుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరజిల్లి,సకల శుభాలు కలగాలని అభిలసించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సోషల్ మీడియా నాయకులు షేక్ అయూబ్, షేక్ బాజీ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## సిపిఎం నాయకులు డాక్టర్ ముప్పా కొండయ్య మృతి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,**సిపిఎం కందుకూరు డివిజన్ సీనియర్ నాయకులు,సిపిఎం కందుకూరు పట్టణ ప్రథమ కార్యదర్శి, ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ ముప్పా.కొండయ్య శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కందుకూరులో మరణించారు. కొండయ్య మృతికి సిపిఎం ఉలవపాడు వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని పలువురు తెలియజేశారు. సందర్శనార్థం మృతదేహాన్ని బడేవారిపాలెం వారి స్వగృహంలో ఉంచారు.

## సమీక్ష సమావేశం

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**గృహ , పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ స్టడీ టూర్ లో భాగంగా తిరుపతి లో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ గృహ -- పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి జిల్లా తిరుపతి నగరపాలక సంస్థ, టిటిడి దేవస్థానం, హడ్కో, యన్.బి.సి.సి,సి.పి.డబ్ల్యు.డి, యూనియన్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు తదితర సంస్థల ప్రతినిధులతో అమృత్, అమృత్ 2, స్వచ్ఛ్ భారత్ మిషన్ -- అర్బన్, పి.యం.ఏ.వై. 2.0, పి.యం.ఎస్.వి.ఏ.నిధి, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, నేషనల్ అర్బన్ డిజిటల్ మిషన్ పి.యం. ఈ-బస్ సేవ, తిరుపతి జిల్లాలో ఐ. సి.సి.సి. ల పనితీరు, సి.పి.డబ్ల్యు.డి., యన్.బి.సి.సి. హడ్కో పనితీరుపై సమీక్ష, తిరుపతి నగరపాలక సంస్థ ఆర్థిక నిర్వహణ వారసత్వ -- మతపరమైన తిరుపతి పట్టాన సుస్థిర అభివృద్ధిపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంల కమిటీ సభ్యులు మరియు కేంద్ర , రాష్ట్ర అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.








## తహసీల్దార్ కార్యాలయం, కంభం మండలం

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....**శ్రీయుత జాయింట్ కలెక్టర్, మార్కాపురం వారి ఆదేశముల మేరకు కంభం మండలంలోని మొత్తం 31 రేషన్ దుకాణాలకు సంబంధించిన రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల వ-ఖ్జ నమోదు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశం తహసీల్దార్, కంభం మరియు ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లతో నిర్వహించబడినది. మండల పరిధిలోని రేషన్ కార్డులలో ఇప్పటివరకు వ-ఖ్జ చేయించని 1339 మంది కుటుంబ సభ్యుల జాబితాను సంబంధిత డీలర్లకు అందజేయడమైనది.సదరు జాబితాలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యునికి తప్పనిసరిగా వ-ఖ్జ ప్రక్రియను సంబంధిత రేషన్ దుకాణములోని వ-ాశీం యంత్రం ద్వారా పూర్తి చేయించవలెనని డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడినవి. ఈ ప్రక్రియను రాబోయే సోమవారం సాయంత్రం లోపు పూర్తిచేయాలని సూచించబడినది.

అలాగే, వ-ఖ్జ నమోదు చేయించని కుటుంబ సభ్యుల వివరాలు భవిష్యత్తులో "×ఋుఞ్ఱజవ" స్థితిలోకి వెళ్లే అవకాశముండి, అట్టి సభ్యులకు రేషన్ బియ్యం సరఫరా నిలిచిపోవచ్చునని తెలియజేయడమైనది.

కాబట్టి, మండలంలోని రేషన్ కార్డు దారులు తమ కుటుంబ సభ్యులందరి వ-ఖ్జ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిరంతరంగా పొందవలెనని తహసీల్దార్, కంభం వారు ప్రజలకు విజ్ఞప్తి చేయుచున్నారు.- తహసీల్దార్, కంభం మండలం.....

## ఎస్‌బీఐ ఉద్యోగుల రెండు రోజుల దేశవ్యాప్త సమ్మె




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**ఎస్‌బీఐలో సిబ్బంది కొరత, పాలసీ సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా ఎస్‌బీఐ స్టాఫ్ ఫెడరేషన్ మే 25, 26 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఎల్. చంద్రశేఖర్ నాయకత్వంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యాజమాన్యంతో పలుమార్లు చర్చలను జరిపినా సమస్యలు పరిష్కారం కాలేదని ఫెడరేషన్ పేర్కొంది. ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం, పెన్షన్ మరియు సంస్కరణలు, ఇంటర్-సర్కిల్ బదిలీలు, అవుట్‌సోర్సింగ్ నిలిపివేత, ఉద్యోగులకు సమాన ప్రయోజనాలు, బ్యాంక్ పాలనలో ఉద్యోగుల ప్రతినిధిత్వం వంటి డిమాండ్లు ముందుంచింది. ఉద్యోగుల హక్కులు, కష్టమర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే సమ్మెకు దిగుతున్నామని నాయకత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ స్టెప్ యూనియన్ కందుకూరు రీజియన్ ఇంచార్జి వి.సుధాకర రావు, కందుకూరు రీజియన్ ఆఫీసు లోకల్ సెక్రటరీ బొమ్మల కిరణ్ కుమార్, కందుకూరు పరిసర బ్రాంచ్ లోని యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా శుక్రవారం వైభవంగా నిర్వహించారు.

శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు.నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను పద్యాలను గానం చేసారు. గాయని ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు.శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు,ప్రతి ఆదివారం ఉదయం 9,30 గంటలకు శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో చిన్మయ మిషన్ తోడ్పాటుతో నిర్వహిస్తున్న శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులలో పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు,

## 21 కమిటీలను నియమించిన టీడీపీ అధిష్ఠానం

**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** నెల్లూరులో ఈ నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించనున్న 44వ మహానాడు నిర్వహణకు మొత్తం 21 కమిటీలను నియమించారు. మహానాడు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ నియమితులయ్యారు. కో- కన్వీనర్‌గా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును నియమించారు. ఆహ్వాన కమిటీ కన్వీనర్లుగా పల్లా శ్రీనివాసరావు(ఏపీ), బక్కని నరసింహులు(తెలంగాణ), మాణిక్యం యాదవ్(అండమాన్)ను నియమించారు. తీర్మానాల కమిటీ కన్వీనర్‌గా యనమల రామకృష్ణుడు, వసతి ఏర్పాట్ల కమిటీ కన్వీనర్‌గా కింజరాపు అచ్చెన్నాయుడు, సభా నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా పయ్యావుల కేశవ్, భోజనాల ఏర్పాట్ల కమిటీ కన్వీనర్‌గా బీసీ జనార్దన్ రెడ్డి, మీడియా కమిటీ కన్వీనర్‌గా వంగలపూడి అనిత, సభ్యులుగా పార్టీ రాష్ట్ర సమన్వయకర్తలు బీవీ రాముడు, దారపనేని నరేంద్ర, ఆర్థిక వనరుల కమిటీ కన్వీనర్‌గా అనగాని సత్యప్రసాద్, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ కన్వీనర్‌గా గుమ్మిడి సంధ్యారాణి, ఫొటో ప్రదర్శన కమిటీ కన్వీనర్‌గా టీడీ జనార్దన్, ప్రతినిధుల నమోదు కమిటీ కన్వీనర్‌గా చింతకాయల విజయ్, సభాప్రాంగణ పర్యవేక్షణ కమిటీ కన్వీనర్‌గా నిమ్మల రామానాయుడు, అలంకరణ కమిటీ కన్వీనర్‌గా పులివర్తి వెంకట మణి ప్రసాద్(నాని), రవాణా కమిటీ కన్వీనర్‌గా పొంగూరు నారాయణ, వాహన పార్కింగ్ కమిటీ కన్వీనర్‌గా మంతెన రామరాజు, రక్తదానం, మెడికల్ క్యాంపు కమిటీ కన్వీనర్‌గా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, వలంటీరుల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా కొల్లు రవీంద్ర, జనసమీకరణ కమిటీ కన్వీనర్‌గా గొట్టిపాటి రవికుమార్, పరిశుభ్రత, సుందరీకరణ కమిటీ కన్వీనర్‌గా వాసంశెట్టి సుభాశ్‌ను నియమించారు.



# మార్కాపురం పేరుకే! జిల్లా అంత డొల్ల

## షేక్ సైదా ఐజజ అధ్యక్షులు ఉమ్మడి ప్రకాశం జిల్లా




క్రైమ్ కౌంటర్ న్యూస్ .....మార్కాపురం జిల్లా..... మార్కాపురం ( మే 8) మార్కాపురం నూతన జిల్లా ఏర్పడి ఐదు మాసాలు పూర్తికావస్తున్న జిల్లాకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పన నేటి వరకు జరగలేదని, వివిధ శాఖల కార్యాలయాలు కూడా ఏర్పాటు కాలేదని, శాంతి భద్రతను కాపాడవలసిన ఎస్పీ పోస్ట్ సైతం ఇప్పటికీ పూర్తి చేయలేదని మార్కాపూర్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో రెవిన్యూ శాఖలో అనేక ఖాళీలు భర్తీ చేయవలసి ఉందని అలాగే విద్య, వైద్యం, పంచాయతీ రాజ్ శాఖలో కూడా ఇన్చార్జి పాలల్లో నడుస్తున్నాయని" పేరుకే మార్కాపూర్ జిల్లా అని అంతా డొల్లని "నేడు మార్కాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.

మార్కాపురం జిల్లా సాధన కోసం 65 రోజులు పాటు సుదీర్ఘంగా సాగిన ఉద్యమంతో అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాల నాయకత్వంలో జరిగిన ఉద్యమ ఫలితంగా జిల్లాని సాధించుకున్నామని అయితే! జిల్లా సాధించుకున్నాం అనే ఆనందం ఇప్పుడు మార్కాపూర్ ప్రాంతంలో జరుగుతున్న భూకబ్జాలు, ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా, రేషన్ మాఫియా, లిక్కర్ మాఫియా చూసి ఆనందం కాస్త ఆవిరి అయిపోతుంది అని షేక్ సైదా అన్నారు.

ప్రతి సోమవారం జరిగే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ మార్కాపురం పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంగా ఉన్న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కాకుండా మార్కాపురం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయమని కలెక్టర్ ,ని కలిసి కాంగ్రెస్ ప్రతి బృందం విన్నవించి మూడు వారాలు కావస్తున్న ఇప్పటికీ ఆ దిశగా ప్రయత్నించకపోవడం బాధాకరమని ప్రజల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం అయితే వెంటనే ఆ విధంగా చర్యలు చేపట్టాలని, అధికారులు జిల్లా కలెక్టర్ , ప్రజల, అర్జీదారుల ప్రయోజనం కలిగే విధంగా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయాలని సైదా కోరారు.

అలాగే ప్రభుత్వ భూములు పేద ప్రజల ప్రవేట్ భూములు కబ్జాకు గురి కాకుండా, కొండలను పిండి చేసి గ్రావిల్ను తరలించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సైదా డిమాండ్ చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి నిధులు కేటాయించాలని,వట్టి మాటలతో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాదని నాలుగువేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే తప్ప ప్రాజెక్టు పూర్తి కాదని నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వగలరని సైదా అన్నారు జూన్ కి వెలుగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తాం అన్న చంద్రబాబు మాటమీద నిలబడాలని ఇంకా కేవలం నెల మాత్రమే ఉందని ఈ నెల కాలంలో ప్రాజెక్టు పూర్తయ్యేది ఎప్పుడు అని సైదా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాల నుంచి ఇదే మాట చెప్పి పశ్చిమ ప్రాంత ప్రజల ను మోసం చేస్తున్నారని సైదా తీవ్రంగా విమర్శించారు.

ఎలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ప్రాజెక్టు వెంటనే నిర్మాణం చేపట్టకపోతే ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారితో కలిసి మార్కాపూర్ కేంద్రంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సైదా అన్నారు.

ఈ పాత్రికేయులు సమావేశంలో జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు సామ్యూల్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ షేక్ అల్తాఫ్ బాషా, సుభాని, తదితరులు పాల్గొన్నారు......

# ఐఐఐటిడీఎం కర్నూల్‌లో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినుల సత్తా

## మెషీన్ లెర్నింగ్ ఇంటర్న్‌షిప్‌కు ముగ్గురు విద్యార్థినుల ఎంపిక

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. కళాశాలలోని సీఎస్ఈ విభాగానికి చెందిన 3వ సంవత్సరం బీటెక్ విద్యార్థినులు పి. యామిని, యు. లిఖిత రమ్య, ఎన్. నీలిమలు దేశంలో ప్రతిష్టాత్మక సాంకేతిక విద్యాసంస్థగా పేరుగాంచిన ఐఐఐటిడీఎం లో మెషీన్ లెర్నింగ్ సమ్మర్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారు. 2026 మే 15 నుంచి జూలై 15 వరకు నిర్వహించనున్న ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి సంబంధించి ఐఐఐటిడీఎం కర్నూల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. చంద్ర మోహన్ ఆధ్వర్యంలో అధికారిక షార్ట్‌లిస్టింగ్ మెయిల్ అందింది. మెషీన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగంలో విద్యార్థినులు ప్రత్యక్ష పరిశోధన, ప్రాజెక్ట్ అనుభవం పొందనున్నారు.

ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యను కేవలం తరగతి గదులకు మాత్రమే పరిమితం చేయకుండా విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఆధునిక ల్యాబ్‌లు, డిజిటల్ లెర్నింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, రీసెర్చ్ ఆధారిత శిక్షణల ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

అలాగే కళాశాల ఆర్ అండ్ డీ డీన్ డాక్టర్ ముప్పా లక్ష్మణరావును ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రతిష్టాత్మక సంస్థలు, ప్రముఖ కంపెనీలకు ఇంటర్న్‌షిప్‌ల కోసం పంపిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 30 మంది విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి సంస్థల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు పొందడం గర్వకారణమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ అకాడెమిక్స్‌తో



పాటు విద్యార్థులు సెలవు దినాల్లో కూడా కొత్త నైపుణ్యాలు నేర్చుకునేలా ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటి ఆధునిక రంగాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థినుల ఈ విజయంపై వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు అభినందనలు తెలియజేసి, వారు ఇంటర్న్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పారిశ్రామిక ప్రతిపాదనలన్నీ ఆగస్టు నాటికి 'గ్రౌండింగ్'

క్రైం కౌంటర్ న్యూస్,మే 08 పారిశ్రామిక ప్రతిపాదనలన్నీ ఈ ఏడాది ఆగస్టు నాటికి 'గ్రౌండింగ్' అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్లను పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి యువరాజ్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈలకు సంబంధించి



స్పష్టమైన మార్గదర్శకాలు ఈ నెలాఖరుకు రానున్నాయని తెలిపారు. ఈ మార్గదర్శకాల మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే ఎంఎస్ఎంఈలు తమ కార్యకలాపాలను చేపట్టేందుకు వీలుగా భవనాలను నిర్మించుకోవచ్చన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 800 ప్రధాన ప్రాజెక్టులు, ఏపీఐఐసీ పార్కుల్లో 3000 ఎంఎస్ఎంఈ ప్లాట్ల స్థాపనకు అవకాశం ఉందన్నారు. ప్రతి ప్రాజెక్టు జిల్లాకు ఆస్తిగా, ఆ జిల్లాలోని యువతకు ఉపాధి మార్గంగా ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతపురం, విశాఖపట్నం, అనకాపలి జిల్లాల కలెక్టర్లు భూ కేటాయింపుల విషయంలో ముందంజలో ఉన్నారని, మిగిలిన జిల్లాల కలెక్టర్లు కూడా భూములను కేటాయించడంలో వేగాన్ని పెంచాలన్నారు. కొన్ని జిల్లాల్లో వంద రోజులు దాటినా అనుమతులు ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి యువరాజ్ తీసుకువచ్చారు. ప్రజావసరాలు మినహా మిగిలిన ప్రతిపాదనలకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని యువరాజ్ సూచించారు

# కిశోరి వికాసం వేసవి సెలవులు అవగాహన



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,పిల్లలు రక్తహీనతతో బాధపడకుండా ఉండాలంటే ఐరన్ సిరప్ దివ్య ఔషధంలాగా ఉపయోగపడుతుందని పలువురు వక్తలు ఉద్బోధించారు. అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మఆధ్వర్యంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు కిషోర్ వికాసం,వేసవి సెలవులు అనే అవగాహన కార్యక్రమం మండలంలోని కోవూరుపందల పాడు, తదితర గ్రామాలలో శుక్రవారం జరిగింది. . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మే 1 నుండి జూన్ 6 వరకు 12 టీములుగా ఏర్పడి, 11 నుండి 18 సంవత్సరముల పిల్లలకు అవగాహన రక్తహీనత లక్షణాలపై నివారణ చర్యలను గురించి అవగాహన కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని పిల్లలందరూ సక్రమంగా ఉపయోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వేసవిలో అంగన్వాడీలు మంచి కార్యక్రమం తీసుకున్నారని, ఇందులో రక్తహీనత రాకుండా పిల్లలు జాగ్రత్త పడాలని, రక్తహీనతకు ఐరన్ టాబ్లెట్స్ సిరుపులు, దివ్య ఔషధం లాగా ఉపయోగపడతాయ నీ, చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, భవాని, సునీత, అన్నపూర్ణ, లక్ష్మి, శశి కళ , తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యం



క్రైం కౌంటర్ న్యూస్,మే 08 'అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'చంద్రబాబు, లోకేశ్ కృషితో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారు. రాయలసీమను పారిశ్రామిక, ఉద్యానవన హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో రాయలసీమ ప్రాంతానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 2.4 లక్షల ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. కర్నూలులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోంది. దీని ద్వారా 40 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. సత్యసాయి-తిరుపతి జిల్లాల సరిహద్దులో తొలిసారిగా స్పేస్ సిటీ ఏర్పాటు కానుంది. క్యారియర్ ఏసీ సంస్థ, రాయల్ ఎన్‌ఫీల్డ్ మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఇలా ఎన్నో రాయలసీమ ప్రాంతానికి వస్తున్నాయి. రాయలసీమను దేశంలోనే నంబర్ వన్ సోలార్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది' అని శ్రీనివాసరెడ్డి అన్నారు.

# పీఆర్‌సీ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

క్రైం కౌంటర్ న్యూస్,మే 08 : ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ ప్రక్రియ (పీఆర్‌సీ)ను ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా వెంటనే పీఆర్‌సీ చైర్మన్‌ను నియమించాలని ఏపీఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ కోరారు. విశాఖపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలో పునర్నిర్మించిన ఏపీఎన్‌జీవో భవన్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కులు పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పీఆర్‌సీ కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పటివరకూ చైర్మన్‌ను నియమించకపోవడంతో వారిలో ఆందోళన నెలకొందని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, గ్రామ సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుచేయాలని కోరారు. ఉద్యోగుల బకాయిల విషయంలో ఇంతవరకు రూ.21 వేల కోట్లు చెల్లించిందని, పదవీ విరమణ చేసిన వారి బకాయిలు కూడా తీర్చిందని...అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# నాణ్యత 'రివర్స్'

**కల్తీ నెయ్యి సరఫరాకు అవకాశం కల్పించారు**
**అసాధారణంగా ధరలు తగ్గించారు**
**స్వచ్ఛమైన నెయ్యి సరఫరా అసాధ్యమని**
**తెలిసీ అధికారులు అప్రమత్తం కాలేదు**
**నాణ్యత కంటే ధరకే ప్రాధాన్యం ఇచ్చారు**
**బిడ్‌లో వైష్ణవి కోట్ చేసిన ధర కిలోకు రూ.511**
**తర్వాత రూ.471 ధరకు టెండరు ఖరారు**
**అనేకసార్లు టెండరు నిబంధనల ఉల్లంఘన**
**నివేదికలో స్పష్టం చేసిన ఏకసభ్య కమిషన్**



**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** గత వైసీపీ ప్రభుత్వంలో తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో నాటి పాలకుల తప్పిదాలను ఇప్పటికే సిట్ తన నివేదికలో స్పష్టం చేయగా... రివర్స్ టెండరింగ్ ద్వారా కల్తీ నెయ్యి సరఫరాకు అవకాశం కల్పించినట్లైందని తాజాగా మాజీ సీఎస్ దినేశ్ కుమార్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సైతం అభిప్రాయపడింది. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో కల్తీ నెయ్యి సరఫరాకు దోహదపడిన పలు అంశాలను దినేశ్ కుమార్ ప్రస్తావించారు. తక్కువ ధరలకు స్వచ్ఛమైన నెయ్యి సరఫరా చేయడం అసాధ్యమని తెలిసి అధికారులు ముందుగానే అప్రమత్తమై ఉంటే కల్తీని అరికట్టేందుకు ఆస్కారం ఉండేదని అభిప్రాయపడ్డారు. రివర్స్ టెండర్లలో ధరలు అనూహ్యంగా తగ్గిపోయినట్లు ఆయన గుర్తించారు. కొన్ని చోట్ల కిలోకు ఏకంగా రూ.207 వరకు ధర పడిపోయిందని నివేదికలో ప్రస్తావించారు. మార్కెట్‌లో ఉన్న ముడిపదార్థాల ధరలతో పోలిస్తే ఇంత తక్కువ ధరకు కోట్ చేయడం ఏ మాత్రం వాస్తవికమైనది కాదని అభిప్రాయపడ్డారు. ఎల్1 (అతి తక్కువ ధరకు టెండర్లు దాఖలు చేసిన) వారిపై అతిగా ఆధారపడటం వల్ల అనేకసార్లు చాలా తక్కువ ధరలకు అంగీకరించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. నాటి కొనుగోలు ప్రక్రియను పరిశీలిస్తే నాణ్యత కంటే ధర తగ్గించడం, సరఫరా ఆగిపోకుండా చూడడానికి మాత్రమే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. రివర్స్ టెండరింగ్‌లో ఇంత భారీగా ధరలు తగ్గడం ఆర్థికంగా, ఉత్పత్తి పరంగా సాధ్యమేనా అనే అంశాలపై కనీసం ఆలోచన చేయలేదని దుయ్యబట్టారు. ఆ ధరలను అంగీకరించేముందు లోతైన పరిశీలన చేసి ఉండాల్సిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆర్థిక బిడ్ తర్వాతా సంప్రదింపులు

టెండరు నిబంధనల్లో సంప్రదింపులకు ఎటువంటి తావులేదని స్పష్టంగా ఉంది. అయితే ఆర్థిక బిడ్లు ముగిసిన తర్వాత కూడా లెటర్లు, ఈ-మెయిళ్ల ద్వారా సవరించిన ధరలను అంగీకరించిన సందర్భాలు ఉన్నాయని తన నివేదికలో దినేశ్ కుమార్ పేర్కొన్నారు. పలు సందర్భాల్లో రివర్స్ టెండరింగ్ పూర్తయిన తర్వాత కూడా లెటర్ల ద్వారా తుది ధరలను తగ్గించారని తెలిపారు. ఇది టెండరు నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించినట్లు అవుతుందని స్పష్టం చేశారు. 2022 మే 10న ఏపీ డెయిరీ నుంచి ట్యాంకర్ల ద్వారా 5.50 లక్షల కిలోల నెయ్యి కొనుగోలుకు టెండర్లు పిలిచారు.

ఈ సమయంలో వైష్ణవి డెయిరీ ఒక్కటి మాత్రమే టెండర్లలో పాల్గొన్నది. ఆ టెండరును రద్దు చేసి మరోమారు పిలిచి 2022 జూన్ 30న తెరవగా వైష్ణవి డెయిరీ ఒక్కటి మాత్రమే పాల్గొంది. కిలో నెయ్యి ధర రూ.511కు సరఫరా చేసేందుకు బిడ్ దాఖలు చేసింది. ఒకే బిడ్ వచ్చినప్పుడు రివర్స్ ఆక్షన్ నిర్వహించకూడదనే పద్ధతిని టీటీడీ అనుసరిస్తోంది. అయినప్పటికీ ఆర్థిక బిడ్ తెరిచిన తర్వాత తాము కిలో నెయ్యిని రూ.471కు సరఫరా చేస్తామంటూ వైష్ణవి డెయిరీ టీటీడీకి ఈ-మెయిల్ పంపింది. 5.50 లక్షల కిలోల నెయ్యిని రూ.471 ధర చొప్పున సరఫరా చేసేందుకు టెండరు దక్కించుకుంది. ఇలా అనేక సందర్భాల్లో టెండరు నిబంధనలు ఉల్లంఘించినట్లు నివేదికలో స్పష్టంగా పొందుపర్చారు. అధికారులు టెండరు ప్రక్రియ పారదర్శకతను దెబ్బతీయడమే కాకుండా పవిత్రత, విశ్వసనీయతను దెబ్బతీశారని అభిప్రాయపడ్డారు.

## విలేకరి జగన్ హత్యకేసు నిందితులకు రిమాండ్



**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** చిత్తూరు జిల్లా వి.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్‌రెడ్డి హత్యకేసులో నిందితులు తమీమ్, సుభాన్‌ను పోలీసులు గురువారం పలమనేరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండు విధించారు. నిందితుల కస్టడీ కోరుతూ పిటిషన్ వేసినట్టు పోలీసులు తెలిపారు. మార్చి 28వ తేదీ ఉదయం జగన్మోహన్‌రెడ్డిని వి.కోటకే చెందిన రౌడీ షీటర్ తమీమ్, అతని బావమరిది సుభాన్‌తో కలిసి కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేసిన విషయం తెలిసిందే.

# ప్రతి పాఠశాలలో 7 నుంచి 8 మంది పెరగాలి

**ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల పెంపునకు లక్ష్యం**
**'బడి పిలుస్తోంది' పేరుతో ప్రత్యేక కార్యక్రమం**
**రాష్ట్రవ్యాప్తంగా 3.2 లక్షల మంది పెరగాలి**
**2026-27 విద్యా సంవత్సరానికి ప్రణాళిక రెడీ**



**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** రాష్ట్రంలో 58,002 పాఠశాలలుండగా, వాటిలో 76.5 శాతం ప్రభుత్వ, 23.5శాతం ప్రైవేటు పాఠశాలలున్నాయి. 76.5శాతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 32.01 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే... కేవలం 23.5 శాతంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో ఏకంగా 37.29 లక్షల మంది చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా చేరడం లేదు. తక్కువ సంఖ్యలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకే క్యూ కడుతున్నారు. ఈ ట్రెండ్‌ను మార్చాలని ప్రభుత్వం కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దశలవారీగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం అందులో భాగంగా తొలుత 2026-27 విద్యా సంవత్సరంలో 10శాతం విద్యార్థులను పెంచాలనే లక్ష్యం పెట్టుకుంది. 'బడి పిలుస్తోంది' అనే కార్యక్రమం చేపట్టి విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటూ వెళ్లాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

జిల్లాకు 10 వేలమంది పెరగాలి..

2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 32,01,607 మంది విద్యార్థులు ఉన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 3.2 లక్షల మందిని పెంచి ఆ సంఖ్యను 35.21 లక్షలకు చేర్చాలని పాఠశాల విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లాకు సగటున కనీసం 8 వేల నుంచి 10 వేల మందిని పెంచాలని సూచనలు చేసింది. అంటే ఒక్కో పాఠశాలలో 7 నుంచి 8 మంది పెరుగుతారని, ఆయా పాఠశాలల్లో ఒక్కో తరగతిలో ఒకరిని పెంచితే సరిపోతుందని స్పష్టంచేసింది. ప్రధానంగా పెద్దగా ప్రమాణాలు లేని ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను ప్రభుత్వ బడులవైపు మళ్లించాలని భావిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన టీచర్లు, ఉత్తమ మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ... సి కేటగిరీలో ఉండే ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని ఎందుకు పంపుతున్నారనే దానిపై దృష్టి సారిస్తోంది. అంతిమంగా ప్రతి పాఠశాలలో ప్రతి తరగతికి ఒక టీచర్‌ను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

మోడల్ ప్రైమరీ స్కూళ్లలోనూ పెంచాలి

గతేడాది నుంచి కొత్తగా ప్రారంభించిన మోడల్ ప్రైమరీ స్కూళ్లలోనూ విద్యార్థుల సంఖ్య పెంచాలని పాఠశాల విద్యాశాఖ నిర్దేశించింది. ప్రతి పాఠశాలలో కనీసం 60 మంది విద్యార్థులుండేలా చర్యలు చేపట్టనుంది. రాష్ట్రంలో 9620 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉండగా, వాటిలో 7,56,193 మంది విద్యార్థులున్నారు. సగటున ఒక్కో పాఠశాలలో 79 మంది విద్యార్థులున్నారు. 60 కంటే తక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలు 3087 ఉన్నాయి. ఆ పాఠశాలల్లో గతేడాది నుంచి తరగతికి ఒక టీచర్‌ను ఇచ్చారు. ఇక నుంచి 60 మంది విద్యార్థులు దాటితే బేసిక్ ప్రైమరీ పాఠశాలలను కూడా మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి తరగతికి ఒక టీచర్‌ను ఇస్తారు. తిరుపతి, చిత్తూరు, కాకినాడ, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, పశ్చిమగోదావరి, నెల్లూరు, పల్నాడు జిల్లాల్లో 60లోపు విద్యార్థులున్న మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయి.

కలెక్టర్లకు సూచనలు ఇవీ..

ఈ అంశంపై కలెక్టర్లు, పాఠశాల విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ పలు సూచనలు చేసింది.

డ్రాపౌట్లు సున్నాకు చేరాలి. ముఖ్యంగా 5 నుంచి 6.. 8 నుంచి 9 తరగతులకు ప్రమోటయ్యేవారి స్కూల్ మార్పిడి సక్రమంగా జరగాలి.

ఆయా ప్రాంతాల్లోని బడి ఈడు పిల్లల్ని వంద శాతం గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలి.

విద్యార్థుల చేరికలపై స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు, ప్రజాప్రతినిధులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

పాఠశాలల్లోని డ్రాప్ బాక్స్ డేటా ఆధారంగా ఆయా పాఠశాలల పరిధిలో డ్రాపౌట్లపై దృష్టి పెట్టాలి.

బాగా వెనకబడిన కుటుంబాల పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పిల్లలను గుర్తించి తప్పనిసరిగా బడుల్లో చేర్పించాలి.

విద్యార్థుల నమోదుపై 30 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.

# ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టేందుకే 'జలధార': సీఎస్




**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టడమే లక్ష్యంగా జలధార కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఈ అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి, ప్రతిరంగానికీ నీటి భద్రతను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానంతో అన్ని ప్రాంతాలకూ సమానంగా నీరు పంచడంతో పాటు తాగునీరు, సాగు, పరిశ్రమలకూ నీరందించే వీలుందని చెప్పారు. జిల్లాల్లో నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వర్షాకాలానికి ముందు 8మీ., తర్వాత 3మీ. లోతులో భూగర్భ జలాలు ఉండాలన్నారు. 5,697 గ్రామాల్లో 8మీ. కంటే తక్కువ లోతులో, 8,503 గ్రామాల్లో 6మీ. కంటే తక్కువ లోతులో ఉన్నాయని చెప్పారు. ఖరీఫ్‌లో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో నీటి వినియోగంపై ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాయలసీమ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ప్రణాళికలు అమలుచేయాలని సూచించారు. జలధార ప్రాజెక్టును విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జలవనరుల శాఖ పరి?ధిలోని 38,599 చెరువులు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 6.77లక్షల ఇంకుడు గుంతలు, పురపాలక శాఖ పరిధిలో 194 చెరువులు, అటవీశాఖ పరిధిలోని 474 చెరువులను ఒకే తాటిపైకి తెచ్చేలా ప్రణాళికలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 81,997 పనులు చేపట్టాలని గుర్తించగా, 48,529 పనులకు ఆమోదం తెలిపామన్నారు. 50 శాతం కంటే తక్కువగా నీళ్లున్న 30,304 చెరువుల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. పోలవరం, వెలిగొండ సహా ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

## వివాహ విందు వికటించి 42 మందికి అస్వస్థత

**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి శివారు రామ్మోహన్‌రావుపేటలో ఒక వివాహ విందు వికటించి 42 మంది అస్వస్థత పాలయ్యారు. రామ్మోహన్‌రావుపేటకు చెందిన గిడ్డి శాంతారావు కుమార్తె సంధ్యకు, అదేపేటకు చెందిన పల్లి చినబాబుకు బుధవారం వివాహం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం విందు ఏర్పాటు చేశారు. అయితే, విందులో మిగిలిన కూరలను కొందరు గురువారం తిన్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో గురువారం ఉదయం నుంచి వీరికి వాంతులు, విరేచనాలు అవడంతో వానపల్లి పీహెచ్‌సీలో వైద్యం చేయించుకున్నారు. అయినా తగ్గకపోవడంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిలో 15 మంది పురుషులు, 13 మంది మహిళలు, 8 మంది బాలికలు, నలుగురు మగపిల్లలు ఇక్కడ చికిత్స పొందుతూ ఉండగా మరో ఇద్దరు గర్భిణులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జాయింట్ కలెక్టర్ నిధియాదేవి పరామర్శించారు.



## జీవ వైవిధ్య పరిరక్షణపై వ్యాసాలకు ఆహ్వానం

**క్రైం కౌంటర్ న్యూస్,మే 08** 'ప్రపంచవ్యాప్త ప్రభావం కోసం స్థానికంగా పని చేయడం' అనే అంశంతో ఈ నెల 22న అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ బయోడైవర్సిటీ బోర్డు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా జీవ వైవిధ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి, అవార్డులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో జీవవైవిధ్యంపై కృషి చేస్తున్న, ఎంపిక చేసిన వారికి వ్యక్తిగత విభాగంలో ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య సంరక్షణ అవార్డులు, జీవవైవిధ్య ప్రచారంలో పని చేస్తూ, ఎంపిక చేసిన జర్నలిస్టులకు గ్రీన్ జర్నలిస్టు అవార్డు, పంచాయతీల పరిధిలో పని చేస్తున్న కమిటీలకు రాష్ట్ర జీవ వైవిధ్య పరిరక్షణ అవార్డు, సంప్రదాయ విజ్ఞానం ద్వారా జీవ వైవిధ్య సంరక్షణకు కృషి చేస్తున్న వారితోపాటు ప్రపంచవ్యాప్త ప్రభావం కోసం స్థానికంగా పని చేయడం అనే అంశంపై యూనివర్సిటీలు, ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీలు, ఇంటర్, టెన్త్ విద్యార్థుల నుంచి వ్యాసాలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపింది. జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజాభాగస్వామ్యంతో, సొంతంగా అమలు చేసిన కార్యక్రమాలు, సాధించిన విజయాలకు సంబంధించి, ఫొటోలు, పత్రికా క్లిప్పింగ్‌లు, ప్రభుత్వం నుంచి పొందిన గుర్తింపు వివరాలను వ్యాసాలకు జత చేయాలని సూచించింది. నామినేషన్లను ఈ నెల 15వ తేదీలోగా ఏపీ బయోడైవర్సిటీ బోర్డు, ఫ్లాట్ నంబరు 209,308,311, వాల్‌నట్ బ్లాక్, రెయిన్‌ట్రీపార్కు, అమరావతి, గుంటూరు జిల్లా చిరునామాకు పంపాలని కోరింది.

# సినిమా



# ఇప్పుడున్న హీరోలలో ఆ హీరో అంటే చాలా ఇష్టం.

టాలీవుడ్ ఇండస్ట్రీలో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన హీరోయిన్ జయ ప్రద. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా తనదైన ముద్ర వేసిన ఆమె.. ఆతర్వాత సహాయ నటిగా పలు చిత్రాల్లో నటించింది. కమల్ హాసన్, రజినీకాంత్ వంటి హీరోలతో నటించిన ఆమె.. గతంలో ఓ ఇంటర్వ్యూలో జయ ప్రద మాట్లాడుతూ.. వీరంతా కె. బాలచందర్ స్కూల్ నుండి వచ్చినవారే అని ఆమె గుర్తు చేసుకున్నారు. ఒకే సమయంలో పరిశ్రమలోకి రావడం, ముగ్గురూ ఉన్నత స్థానాలకు చేరుకోవడం విశేషమని పేర్కొన్నారు. అలాగే బాలకృష్ణతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ, ఆయన అంటే తనకు చాలా ఇష్టమని జయప్రద అన్నారు.బాలయ్య మనసు చాలా మంచిదని, ఏ విషయాన్నైనా మొహమాటం లేకుండా ముక్కుసూటిగా మాట్లాడతారని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ అమోఘమని, అంత వేగంగా డైలాగులు చెప్పడానికి తనకు చాలా సమయం పడుతుందని అన్నారు. వారిద్దరూ కలిసి నటించిన 'మహారథి' సినిమా పెద్ద హిట్ అయిందని, మళ్ళీ అలాంటి పవర్ ఫుల్ పాత్రలు చేయాలని ఉందని తెలిపారు. తన జీవితంలో మర్చిపోలేని ఒక సంఘటనను వివరించారు. ఒకసారి ఆమె రాజమండ్రి నుండి వస్తున్నప్పుడు, భారీ వర్షాల వల్ల రైలు పట్టాలు కొట్టుకుపోయాయి. దాదాపు ప్రమాదం జరగాల్సిన రైలు తృటిలో తప్పించుకుంది. మూడు రోజుల పాటు తిండి, నీరు లేక రైలులోనే చిక్కుకుపోయారు. ఆ సమయంలో తన కుటుంబ సభ్యులు కూడా తనతో ఉన్నారని, బయట వరద నీరు ఎక్కువగా ఉండటం చూసి చాలా భయం వేసిందని ఆమె చెప్పారు.చివరకు మూడవ రోజు ఒక రైల్వే అధికారి తనకు అన్నం, పప్పు తెచ్చి ఇచ్చారని, ఆ ఆకలి సమయంలో అది అమృతంలా అనిపించిందని గుర్తు చేసుకున్నారు. తన కెరీర్‌లో 'అంతులేని కథ' సినిమా చాలా ప్రత్యేకమైనదని ఆమె పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలోని ఆడపిల్ల, తల్లిదండ్రులు కోరుకునే గొప్ప పాత్ర అది. మొదట ఆ పాత్రను చూసి తాను చేయగలనా అని భయపడ్డానని, కానీ బాలచందర్ గారు తన గెటప్ మార్చి, పెద్దరికం వచ్చేలా జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఆ సినిమాలో తన కుటుంబం కోసం ఒక యువతి చేసే త్యాగం నేటికీ ఎందరికో స్ఫూర్తిదాయకమని, ఆ సినిమా పాటలు వింటే ఇప్పటికీ కళ్ళలో నీళ్లు తిరుగుతాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# షుగర్ ఉన్నవాళ్లు పెరుగు తింటే ఏమవుతుంది..?



మండుటెండలో చల్లటి పెరుగుతో భోజనం ముగించడం భారతీయులకు ఒక సంప్రదాయం. కానీ మధుమేహం అనే మాయదారి రోగం మన దేశంలో ఒక నిశబ్ద మహమ్మారిలా విస్తరిస్తున్న వేళ, మనం తినే ప్రతి ముద్దపై అనుమానం కలగడం సహజం. ముఖ్యంగా పెరుగు విషయంలో.. దీనివల్ల షుగర్ పెరుగుతుందా?, మజ్జిగ తాగొచ్చా?, మార్కెట్లో దొరికే పెరుగు మంచిదేనా?" వంటి ప్రశ్నలు ప్రతి మధుమేహ రోగి మదిలో మెదులుతుంటాయి. ఈ గందరగోళానికి చెక్ పెడుతూ, ఆరోగ్య నిపుణులు కీలక విషయాలు వెల్లడించారు.పెరుగు మధుమేహానికి ఎలా ఔషధమవుతుంది..?

నిపుణుల పరిశోధనల ప్రకారం.. సహజసిద్ధమైన పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఒక అద్భుతమైన ఆహారం. పెరుగులో ఉండే లాక్టోబాసిల్లస్ వంటి మంచి బ్యాక్టీరియా మన జీర్ణవ్యవస్థను శుద్ధి చేస్తుంది. కడుపులో మంటను తగ్గించి, జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. మన శరీరంలో జీర్ణక్రియ ఎంత మెరుగ్గా ఉంటే, ఇన్సులిన్ సెన్సిటివిటీ అంత బాగుంటుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పెరుగు యొక్క గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అంటే ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెరను ఒక్కసారిగా పెంచదు. నెమ్మదిగా శక్తిని విడుదల చేయడం వల్ల డయాబెటిస్ రోగులకు ఇది సురక్షితం.

ఫ్లేవర్డ్ యోగర్ట్

మనం సూపర్ మార్కెట్లలో చూసే అందమైన కప్పుల్లో లభించే స్ట్రాబెర్రీ, మ్యాంగో లేదా వెనిలా ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు మధుమేహ రోగులకు నిజమైన శత్రువులు. ఈ పెరుగులో ఆ పండు తక్కువ, చక్కెర, రసాయనాలు ఎక్కువ ఉంటాయి. ఇవి చూడటానికి ఆరోగ్యకరంగా అనిపించినా, ఒక్క కప్పు తింటేనే రక్తంలో షుగర్ లెవెల్స్ అమాంతం పెరిగిపోతాయి. ఎప్పుడూ ఇంట్లో తోడుపెట్టిన స్వచ్ఛమైన ఆవు పాలు లేదా వెన్న తీసిన గేదె పాల పెరుగునే వాడాలి.

బరువును అదుపులో ఉంచే అస్త్రం

మధుమేహం ఉన్నవారు ఎదుర్కొనే అతిపెద్ద సమస్య అధిక బరువు. బరువు పెరిగే కొద్దీ షుగర్ లెవెల్స్ పెరగడం గ్యారెంటీ. పెరుగులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి తిన్నప్పుడు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. దీనివల్ల మాటిమాటికీ చిరుతిళ్లు తినాలనే కోరిక తగ్గుతుంది. బరువును అదుపులో ఉంచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు.

పెరుగును ఎలా తీసుకుంటే మంచిది

చాలా మంది పెరుగులో పంచదార లేదా బూందీ వేసుకుని తింటారు. ఇది మధుమేహ రోగులకు ఏమాత్రం మంచిది కాదు.

మిరియాలు, జీలకర్ర: పెరుగులో చిటికెడు మిరియాల పొడి లేదా వేయించిన జీలకర్ర పొడి కలుపుకోవడం వల్ల రుచితో పాటు జీర్ణశక్తి పెరుగుతుంది.

కూరగాయల రాయితా: పెరుగులో ఉల్లిపాయలు, కీర దోసకాయ లేదా టమోటా ముక్కలు కలిపి రైతా లాగా తీసుకోవడం వల్ల ఫైబర్ అదనంగా అందుతుంది. ఇది షుగర్ నియంత్రణకు మరింత మేలు చేస్తుంది.

సరైన సమయం: రాత్రి పూట కంటే మధ్యాహ్న భోజనంలో పెరుగు తీసుకోవడం శ్రేయస్కరం.

మజ్జిగ -- షుగర్ రోగుల సహజ పానీయం

మీకు పెరుగు తినడం భారంగా అనిపిస్తే, దానిని చిలికి మజ్జిగ రూపంలో తీసుకోవచ్చు. మజ్జిగ మన శరీరాన్ని చల్లబరచడమే కాకుండా, హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో షుగర్ లెవెల్స్ హెచ్చుతగ్గులు కాకుండా మజ్జిగ రక్షణ కవచంలా పనిచేస్తుంది. మధుమేహం ఉన్నంత మాత్రాన మీకు ఇష్టమైన పెరుగును వదులుకోవాల్సిన అవసరం లేదు. కేవలం పంచదార లేని, ఇంట్లో తయారుచేసిన తాజా పెరుగును సరైన పరిమాణంలో తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి వరమవుతుంది.

(గమనిక : ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇందులో పేర్కొన్న ఆహార నియమాలు వివిధ అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. వీటిని పాటించే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.)

# రాత్రిళ్లు పుల్లని ఆహారాలు ఎందుకు తినకూడదో తెలుసా?



సూర్యాస్తమయం తర్వాత పుల్లని ఆహారం తినకూడదని ఇంట్లో పెద్దవాళ్లు చెబుతుంటారు. చాలామంది దీనిని పాతకాలపు మూఢనమ్మకంగా కొట్టిపారేస్తారు. నిజానికి ఈ నిషేధం వెనుక ఆధునిక పోషకాహార శాస్త్రం, ఆయుర్వేద ఆరోగ్య రహస్యం దాగి ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పుల్లని ఆహారాలు సహజంగా ఆమ్ల గుణాన్ని కలిగి ఉంటాయి. ఇది కడుపు సమతుల్యతను దెబ్బతీయడంలో చాలా సమర్థవంతంగా ఉంటుంది. నిద్రపోవడానికి ముందు వాటిని తినడం వల్ల కడుపులో ఆమ్ల స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా గుండెల్లో మంట, ఎసిడిటీ సమస్యలు తలెత్తుతాయి. రాత్రిపూట పుల్లని ఆహారం తినడం వల్ల శరీరంలో శ్లేష్మం లేదా కఫం ఏర్పడే ధోరణి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతుంది. దీని ఫలితంగా అకస్మాత్తుగా జలుబు, దగ్గు లేదా ఆయాసం వంటి అసౌకర్యాలు కలిగే ప్రమాదం ఉంది. ముక్కు దిబ్బడ, ఉదయాన్నే అలసటగా అనిపించడానికి కూడా ఇదొక ప్రధాన కారణం.కఠినమైన ఆహార నియమాలను పాటిస్తూ బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి రాత్రిపూట పుల్లని ఆహారం తినకపోవడమే మంచిది. పుల్లని సూప్‌లు లేదా వెనిగర్ ఆధారిత ఆహారాలు శరీరంలో నీటిని నిలుపుకొని, బరువు పెరగడానికి దారితీస్తాయి. కాబట్టి మీ డైట్ చార్ట్‌లో రాత్రిపూట పుల్లని ఆహారాన్ని చేర్చుకోకపోవడమే బెటర్. పగటిపూట మన శరీరం ఎంత చురుకుగా ఉన్నప్పటికీ, సూర్యాస్తమయం తర్వాత మన జీవక్రియ నెమ్మదిస్తుంది. ఈ సమయంలో ఆహారాన్ని జీర్ణం చేయడానికి జీర్ణరసాలు పగటిపూట ఉన్నంత బలంగా ఉండవు. ఫలితంగా రాత్రిపూట తినే పుల్లని ఆహారం జీర్ణం కావడం కంటే ఎక్కువ అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

నిద్రపోయే ముందు ఏదైనా తినడం వల్ల మీ శరీరానికి అకస్మాత్తుగా శక్తి లభిస్తుంది. నిద్రలో శరీరానికి ఈ అదనపు శక్తి అవసరం లేదు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. ఈ అదనపు ఉత్తేజం మీ మెదడు విశ్రాంతి తీసుకునే సామర్థ్యానికి అంతరాయం కలిగించి, నిద్రపోవడాన్ని కష్టతరం చేస్తుంది. మీకు పుల్లని ఆహారం తినాలనిపిస్తే మధ్యాహ్నం లేదా భోజనంతో పాటు తినడం ఉత్తమం. ఆరోగ్యకరమైన శరీరం, మంచి నిద్ర కోసం, పడుకోవడానికి కనీసం మూడు గంటల ముందు అన్ని రకాల బరువైన ఆహారాలకు దూరంగా ఉండాలనే విషయం గుర్తుంచుకోవాలి. రాత్రిపూట మీరు తీసుకునే సరైన ఆహారమే మీ భవిష్యత్తు శ్రేయస్సును నిర్ణయిస్తుంది.

# శ్రేయస్ అయ్యర్ వర్సెస్ శుభ్‌మన్ గిల్.

భారత టీ20 క్రికెట్‌లో ఇప్పుడు ఒకే ఒక ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది.. తదుపరి కెప్టెన్ ఎవరు? 2028 టీ20 వరల్డ్ కప్, అదే ఏడాది జరిగే ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టింది. ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కొత్త రక్తాన్ని ఎక్కించాలని బోర్డు భావిస్తోంది. ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్. మరి ఈ ఇద్దరిలో టీమిండియా పగ్గాలు చేపట్టే సత్తా ఎవరికి ఉంది? గణాంకాలు ఏం చెబుతున్నాయి? ఒకసారి వివరంగా తెలుసుకుందాం.

కెప్టెన్సీ అనుభవం గురించి మాట్లాడితే శ్రేయస్ అయ్యర్ చాలా ముందున్నాడు. 2018-19 నుండే అతను కెప్టెన్సీ పాఠాలు నేర్చుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌ను విజయవంతంగా నడిపించడమే కాకుండా, కోల్‌కతా నైట్ రైడర్స్ కు టైటిల్ కూడా అందించాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును కూడా నడిపించిన ఘనత అయ్యర్ సొంతం. గిల్ ఐపీఎల్?లో అడుగుపెట్టినప్పుడే అయ్యర్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. కాబట్టి ప్రెజర్ హ్యాండిల్ చేయడంలో అయ్యర్‌కు తిరుగులేదు.

మరోవైపు శుభ్‌మన్ గిల్ భారత క్రికెట్ ప్రిన్స్?గా ఎదుగుతున్నాడు. గిల్ గతేడాదే టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్ అయ్యాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌ను 2-2తో డ్రా చేయడంలో గిల్ కెప్టెన్సీని చాలా మంది మెచ్చుకున్నారు. అయితే, కొందరు విమర్శకులు గిల్ ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ స్పిన్నర్ అశ్విన్ వంటి వారు గిల్ బౌలర్లను సరిగ్గా వాడుకోవడంలో ఇంకా మెరుగుపడాలని సూచించారు. వైట్ బాల్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ చేతిలో ఓటములు గిల్ కెప్టెన్సీ రికార్డుపై కొంచెం మచ్చగా మిగిలాయి.

గణాంకాలను పరిశీలిస్తే.. ఐపీఎల్ లో శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ కు 36 మ్యాచ్‌ల్లో నాయకత్వం వహించి 20 విజయాలు అందుకున్నాడు. అతని విన్నింగ్ పర్సెంటేజ్ 55.55%. అదే శ్రేయస్ అయ్యర్ విషయానికి వస్తే, అతను ఢిల్లీ, కేకేఆర్, పంజాబ్ జట్ల తరపున మొత్తం 97 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేశాడు. ఇందులో 54 విజయాలతో 58.51% విన్నింగ్ రేటు కలిగి ఉన్నాడు. ఈ లెక్కల ప్రకారం శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా గిల్ కంటే మెరుగైన ఫలితాలు ఇచ్చాడు.




శుభ్‌మన్ గిల్ భవిష్యత్తు కెప్టెన్‌గా ఎదగడంలో సందేహం లేదు. అతను ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నాడు. అయితే 2028 వంటి మెగా టోర్నమెంట్ల కోసం తక్షణమే ఒక పటిష్టమైన కెప్టెన్ కావాలంటే శ్రేయస్ అయ్యర్ సరైన ఎంపికగా కనిపిస్తున్నాడు. అయ్యర్ కి ఉన్న అనుభవం, వ్యూహాలు టీ20 ఫార్మాట్‌లో జట్టుకు బాగా కలిసొస్తాయి. మరి బీసీసీఐ సంప్రదాయ పద్ధతిలో అనుభవానికి ప్రాధాన్యత ఇస్తుందో లేక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గిల్‌కు పట్టం కడుతుందో వేచి చూడాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 | సంచిక : 165 శనివారం 09- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## సోనార్ బంగ్లా కలల సాకారం..

### సువేందును శాసనసభాపక్ష నేతగా ప్రకటించిన అమిత్‌షా



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** కోల్‌కతా: పశ్చిమబెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా కళ్లెం వేస్తామని స్పష్టం చేశారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది.

## డీఎంకే ఓటమికి అవినీతి పాలనే కారణం: మంత్రి సత్యకుమార్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** వరుస ఓటములతో కాంగ్రెస్ కనుమరుగు కాక తప్పదని ఏపీ మంత్రి సత్యకుమార్ విమర్శించారు. ప్రజాకంటక పాలనతోనే డీఎంకే తమిళనాడు ఎన్నికల్లో ఓడిపోయిందని అన్నారు. అవినీతి, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతోనే డీఎంకే కొంపముంచాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (శుక్రవారం) తిరుపతి తాతయ్య గుంట గంగమ్మను మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడారు. తాతయ్య గుంట గంగమ్మ జాతర వైభవంగా కొనసాగుతోందని తెలిపారు. భక్తులు భారీగా తరలివచ్చి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును డీఎంకే వ్యతిరేకించడంతో ఓటమి పాలయిందని తెలిపారు. ఆయా పార్టీల మెజారిటీ ఆధారంగా తమిళనాడు గవర్నర్ నిర్ణయం తీసుంటారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## వ్యక్తి మెడలో ఇరుక్కుపోయిన సర్జికల్ బ్లేడ్




**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** కర్నూలులో వ్యాపార పోటీ కారణంగా తెలిసిన వ్యక్తి చేతిలో మెడపై సర్జికల్ బ్లేడ్తో పొడవబడిన అశోక్ (29) అనే యువకుడు ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్నాడు. ఈ నెల 5వ తేదీన జరిగిన ఈ ఘటనలో, బ్లేడ్ మెడలోనే ఇరుక్కుపోవడంతో బాధితుడిని కర్నూలు అమిలియో ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించి, మెడ, గొంతు ప్రాంతంలో ఇరుక్కుపోయిన బ్లేడ్ను విజయవంతంగా బయటకు తీశారు. డాక్టర్ బావాజి కొండూరి, డాక్టర్ శిల్పా, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ సమీర్ అహ్మద్ తదితర వైద్యుల బృందం ఈ ఆపరేషన్ను చేపట్టింది. ప్రస్తుతం అశోక్ పూర్తిగా కోలుకున్నారని వైద్యులు తెలిపారు.

# రాయలసీమకు దూసుకొస్తున్న 'రాయల్ ఎన్‌ఫీల్డ్'

## ఎక్స్‌లో సీఎం చంద్రబాబు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు.రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్న సీఎం నిన్న(గురువారం) జరిగిన కలెక్టర్ల



సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బుల్లెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** కృష్ణాజిల్లా కంకిపాడు జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. గుణదల మేరీమాత దర్శనం ముగించుకుని చిన్నపాపతో తిరుగు ప్రయాణం చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదానికి గురయ్యారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న తెలుగుదేశం పార్టీ పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను క్యాపిటల్ హాస్పిటల్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే చొరవతో బాధితులకు సమయానికి వైద్యం అందింది.

సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

ప్రమాద బాధితులను ఆస్పత్రికి తరలించిన అనంతరం ఎమ్మెల్యే నేరుగా క్యాపిటల్ హాస్పిటల్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. క్షతగాత్రుల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే వారికి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన ఆర్థిక సహకారం అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వైద్యులకు సూచించారు.

ప్రమాదాల సమయంలో స్పందించాలి: ఎమ్మెల్యే

ప్రమాదాలను చూసి భయపడకుండా ప్రతి ఒక్కరూ బాధితులకు సహాయం చేయాలని ఎమ్మెల్యే బోడేప్రసాద్ కోరారు. నెలల పాపతో మేరీమాత దర్శనం చేసుకుని వస్తున్న కుటుంబం ప్రమాదానికి గురవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఆ సమయంలో సరైన వైద్యం అందితే ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి అంబులెన్స్‌కు సమాచారం అందిస్తే అనేక మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ప్రమాద బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని ఎమ్మెల్యే బోడేప్రసాద్ సూచించారు.

## విజయ్ పీఠానికి వింత చిక్కులు.. మద్దతు 'బయటి' నుంచి.. షరతులు 'లోపలి' నుంచి!

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** చెన్నై, తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరడానికి అడుగులు పడుతున్నా, మిత్రపక్షాల షరతులు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. అటు కాంగ్రెస్, ఇటు వామపక్షాలు వీసీకే తమ మద్దతుకు సంబంధించి కీలక ప్రకటనలు చేశాయి. విజయ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై వామపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. టీవీకే ప్రభుత్వానికి తాము కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తామని, కేబినెట్‌లో చేరే ఉద్దేశం లేదని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతోనే విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఇక, టీవీకేకు ముందుగానే మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, విజయ్‌కు ఒక కీలకమైన షరతు విధించింది. భవిష్యత్తులో టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ మతతత్వ పార్టీలతో (బీజేపీ వంటి) చేతులు కలపకూడదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ షరతుకు లోబడే తమ 5 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని హైకమాండ్ వర్గాలు వెల్లడించాయి. తిరుమావళవన్ షరతు: తిరుచ్చి ఈస్ట్ స్థానంపై కన్నుప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకమైన 2 స్థానాలు కలిగిన విదుతలై చిరుతైగల్ కట్చి (ఎజఖ) అధినేత తోల్ తిరుమావళవన్ తనదైన వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. వచ్చే ఉపఎన్నికల్లో (విజయ్ రాజీనామా వల్ల ఖాళీ అయ్యే) తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాన్ని తమకు కేటాయించాలని ఆయన షరతు పెట్టారు. తిరుమావళవన్ స్వయంగా తిరుచ్చి ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ



స్థానం ఇస్తేనే టీవీకేకు మద్దతుపై తుది సంతకం చేసే అవకాశం ఉంది. వామపక్షాలు కేబినెట్‌లో చేరకపోవడం వల్ల విజయ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకే ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. కానీ, తిరుమావళవన్ కోరుతున్న 'తిరుచ్చి ఈస్ట్' స్థానం విషయంలో విజయ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## దక్షిణ కోస్తా రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా రాజ్‌కుమార్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా బీఎస్‌కే రాజ్‌కుమార్ నియమితులయ్యారు. 1989 ఐఆర్ఎస్ఈ బ్యాచ్‌కు చెందిన రాజ్‌కుమార్...ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్ చేశారు. ఆ తర్వాత ముంబై ఐఐఎంలో మేనేజ్‌మెంట్ పట్టా అందుకున్నారు. అనంతరం రైల్వే శాఖలో చేరిన రాజ్‌కుమార్ దక్షిణ మధ్య రైల్వే, ఈశాన్య రైల్వే, తూర్పు తీర రైల్వే జోన్లలో పనిచేశారు. తూర్పు కోస్తా రైల్వేలో చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్‌గా, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా కూడా సేవలందించారు. ప్రధానంగా కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, ప్రాజెక్టుల ప్రణాళికలను రూపొందించడంలో ఆయనకు అపార అనుభవం ఉంది.

# ఆపదలో అండగా-సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్

**- అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ,మే 8(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు కేవలం వైద్యరంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టిబాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం, మానవతా సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.



## ఇబ్రహీంపట్నం మండలంలో భూ-వివాదం

**ఆధారం లేని ఇద్దరు మహిళలకు న్యాయం చేసిన అధికారులపైనే కేసులు**

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 08(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో ఇద్దరు మహిళలకు సంబంధించిన భూ వివాదం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కుటుంబ వారసత్వ హక్కుల ఆధారంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు పొందిన ఇద్దరు మహిళలు తమకు వచ్చిన భూమి, ఇళ్ల స్థలాన్ని విక్రయించగా, అనంతరం ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం, జెర్రిపోతుల బోడియ్య కుటుంబానికి చెందిన ఆస్తులపై వారసత్వ హక్కుల నేపథ్యంలో అధికారులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేశారు. అనంతరం మహిళలు తమకు వచ్చిన వాటాను విక్రయించుకున్నారు. అయితే ఆస్తిపై వచ్చిన డబ్బు విషయంలో కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు తలెత్తినట్లు సమాచారం. ఈ క్రమంలో కొందరు రాజకీయ ప్రభావం కలిగిన వ్యక్తులు మహిళలను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేసిన రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించిన డాక్యుమెంట్ రైటర్, సబ్ రిజిస్ట్రార్‌లపై కేసులు నమోదు చేయించడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధారం లేని మహిళలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం అన్యాయమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొత్తం వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధిత మహిళలకు న్యాయం చేయాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పశ్చిమ బెంగాల్ నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి సీఎం చంద్రబాబు

**అమరావతి, క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (శనివారం) కోల్‌కతా పర్యటనకు వెళ్లనున్నారు. పశ్చిమ బెంగాల్‌లో నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు సీఎం షెడ్యూల్ ఖరారైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో చంద్రబాబు హాజరు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

షెడ్యూల్ వివరాలివే..

సీఎం చంద్రబాబు రేపు ఉదయం 7:05 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు. రేపు ఉదయం 7:40 గంటలకు విజయవాడ నుంచి కోల్‌కతాకు విమానంలో బయలుదేరనున్నారు. సీఎం చంద్రబాబు ప్రయాణానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9:20 గంటలకు కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సీఎం చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లనున్నారు. ఈ ప్రాంగణంలోనే పశ్చిమ బెంగాల్ నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా




పశ్చిమ బెంగాల్ నూతన ప్రభుత్వ నాయకత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు.. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1:45 గంటలకు సీఎం చంద్రబాబు కోల్‌కతా నుంచి తిరిగి బయలుదేరనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3:45 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా జూబ్లీహిల్స్ నివాసానికి వెళ్లనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో కూడా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

# ఏపీలో 98.8 శాతం పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్ల సౌకర్యం

**స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల్లోనూ ముందంజ**
**జాతీయ సగటు కంటే రాష్ట్రంలో డ్రాపౌట్స్ ఎక్కువ: నీతి ఆయోగ్**



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** ఆంధ్రప్రదేశ్‌లో 2014-15లో 12.3 శాతం బడుల్లో మాత్రమే ఇంటర్నెట్ సౌకర్యం ఉండగా, 2024-25 నాటికి దేశంలోనే అత్యధికంగా 99 శాతానికి చేరిందని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఇది జాతీయ స్థాయిలో ఇది 63.5 శాతమని పేర్కొంది. స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం తదితర విషయాల్లోనూ జాతీయ స్థాయిలో ఏపీ ముందంజలో ఉంది. అయితే ఇదే సమయంలో విద్యార్థుల డ్రాపౌట్స్ జాతీయ సగటుతో పోలిస్తే ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగించే అంశం. 'భారత్‌లో పాఠశాల విద్యా వ్యవస్థలో నాణ్యత పెంపునకు కాలానుగుణ విశ్లేషణ, పాలసీ రోడ్‌మ్యాప్' పేరుతో విడుదల చేసిన నివేదికలో రాష్ట్రానికి సంబంధించి నీతి ఆయోగ్ పలు కీలక అంశాలను పేర్కొంది. ఈ నివేదికలో పాఠశాల విద్యకు సంబంధించి యూడీఐఎ?సఇ రూపొందించిన 2014-15, 2024-25 నాటి వివరాలను పొందుపరిచింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో 1.4 శాతం మంది బడి మానేస్తున్నారని, ఇది జాతీయ స్థాయిలో 0.3 శాతమని తెలిపింది. ప్రాథమికోన్నత స్థాయిలో డ్రాపౌట్ విద్యార్థుల శాతం దేశస్థాయిలో 3.5 శాతం ఉండగా, ఏపీలో 3.7 శాతం ఉందని పేర్కొంది. ఇక సెకండరీ స్థాయిలో జాతీయ సగటు 11.5 శాతం ఉండగా, ఏపీలో 15.5 శాతం (2014-15లో 52.8 శాతం) ఉందని వెల్లడించింది. జాతీయ స్థాయిలో విద్యుత్ సదుపాయం ఉన్న పాఠశాలలు 91.9 శాతం ఉండగా, ఏపీలో 99.7 శాతం స్కూళ్లలో ఉందని తెలిపింది. ఏపీలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం ఉన్న స్కూళ్ల శాతం 88.8 కాగా, జాతీయ స్థాయిలో 92.4 శాతంగా ఉందని తెలిపింది.

బాలికలకు మరుగుదొడ్ల సౌకర్యం ఏపీలో 98.8 శాతం ఉంది. ఇది జాతీయ సగటు కంటే ఐదు శాతం ఎక్కువ. ఏపీలో 47.5 శాతం పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు అందుబాటులో ఉండగా, జాతీయ సగటు 30.6 శాతమే. ప్రాథమిక స్థాయిలో ప్రతి 20 మందికి, ప్రాథమికోన్నత స్థాయిలో 15 మందికి, సెకండరీ స్థాయిలో 10 మందికి, హయ్యర్ సెకండరీ స్థాయిలో ప్రతి 30 మందికి ఒక ఉపాధ్యాయుడున్నారంది. సెకండరీ స్థాయి నుంచి హయ్యర్ సెకండరీకి విద్యార్థుల బదిలీ రేటు జాతీయ సగటు 75.1 శాతం కాగా, ఏపీలో 76 శాతమని తెలిపింది.

# మళ్లీ అవే సమాధానాలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవ్‌రెడ్డిని అన్నమయ్య జిల్లా మదనపల్లె పోలీసులు రెండోసారి విచారించారు. డీఎస్పీ పావని ఆధ్వర్యంలో బి.కొత్తకోట, ములకలచెరువు సీఐలు గోపాల్‌రెడ్డి, దస్తగిరి గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6:45 గంటల వరకూ స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సుదీర్ఘంగా విచారించారు. దాదాపు 140 ప్రశ్నలు అడగగా.. అన్నింటికీ తెలీదు, గుర్తులేదు అని మళ్లీ పాత సమాధానాలు చెప్పినట్టు తెలిసింది. సీఎం సతీమణి భువనేశ్వరి, హోం మంత్రి అనితలపై పెట్టిన అసభ్యకర పోస్టులకు సంబంధించి భార్గవ్‌రెడ్డిపై 2024లో బి.కొత్తకోటలో కేసు నమోదైంది. దీనిపై ఏప్రిల్ 26న విచారణకు హాజరైన భార్గవ్‌రెడ్డిని, అదే రోజు మదనపల్లెకు తీసుకొచ్చి విచారణ చేపట్టారు. 2022 నుంచి ఇప్పటి వరకూ ఎన్ని ఫోన్లు మార్చారు? ఎన్ని సిమ్‌లు ఉపయోగించారు? ఎన్ని సోషల్ మీడియా ఖాతాలు ఉపయోగించారు? అవి ఎవరివి? మీవేనా? లేక నకిలీ ఖాతాలా? జగతి పబ్లికేషన్‌కు, మీకూ ఏంటి సంబంధం? తదితర ప్రశ్నలు సంధించారు. వీటికి ఆయన తెలీదు.. ఏమో గుర్తు లేదు.. అనే సమాధానాలు చెప్పినట్లు తెలిసింది.

# పిఠాపురం టీడీపీ ఇన్‌చార్జిగా వర్మ తొలగింపు

**పార్టీ, లోకేశ్ నన్ను సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు**
**ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదు**
**భావోద్వేగానికి గురైన వర్మ**

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఎస్వీఎస్ వర్మను తొలగిస్తూ టీడీపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. గురువారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.. వర్మకు ఫోన్ చేసి అధిష్ఠానం నిర్ణయాన్ని తెలియజేశారు. కూటమి ఐక్యతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వివరించారు. 'పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీని నష్టపరిచే చర్యలను నేను సహించలేకపోయాను. అంతేతప్ప నాకు కూటమిలోని పార్టీలతో ఎలాంటి వ్యక్తిగత విభేదాల్లేవు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా' అని వర్మ, పల్లాకు స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా పిఠాపురంలో జనసేన నాయకులు, వర్మకు నడుమ తరచూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు దీన్ని సీరియస్‌గా తీసుకోవడంతో ఈ నిర్ణయం వెలువడింది. వర్మ స్థానంలో నియోజకవర్గ టీడీపీ బాధ్యతలను త్రీమెన్ కమిటీకి అప్పగించాలని టీడీపీ అధిష్ఠానం నిర్ణయించింది. త్వరలోనే త్రీమెన్ కమిటీని నియమిస్తామని పల్లా తెలిపారు. దీనిపై వర్మ మీడియాతో మాట్లాడారు. 'పార్టీకి ఎప్పుడూ వ్యతిరేకంగా పనిచేయలేదు. పార్టీ బలోపేతం కోసమే నిరంతరం శ్రమించా. అధినాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా. వర్మ అంటో ఏంటో పిఠాపురం ప్రజలకు, పార్టీకి తెలుసు. పార్టీ నాయకత్వంతోపాటు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్‌తో సమావేశమై పార్టీకి సంబంధించిన పలు విషయాలను మాట్లాడా. ఆ సమయంలోనే సమన్వయం కోసం కమిటీని ఏర్పాటు చేయాలని చెప్పా. టైమ్ స్పెండ్ చేయడం ఇబ్బందిగా ఉందని, ఒక్కడినే పనిచేయలేకపోతున్నానని వివరించా. పార్టీ, లోకేశ్ నన్ను సంప్రదించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారమే పార్టీ ప్రకటన వచ్చింది. బయట వంద అనుకుంటారు. అవి నాకు అనవసరం. సీటు విషయం అంటారా... కూటమిలో ఎవరో ఒకరికి నష్టం తప్పదు. 20-30 సీట్లలో ఇలా ఎక్కడ జరిగినా అందరూ పార్టీకి సపోర్టు చేశారు. జగన్ రాకూడదంటే ఎవరో ఒకరు త్యాగం చేయకతప్పదు' అని వ్యాఖ్యానించారు.



ఈ సందర్భంగా విలేకరులు... ప్రస్తుతం పార్టీ తీసుకున్న నిర్ణయంతో కార్యకర్తల మనోభావాలు దెబ్బతినవా? అని అడిగిన ప్రశ్నతో వర్మ భావోద్వేగానికి గురయ్యారు. కొంత సమయం మాట్లాడలేకపోయారు. కన్నీరు పెట్టుకున్నారు. పిఠాపురం టీడీపీ, అధినాయకత్వం నిర్ణయానికి కట్టుబడి ఉంటుందని చెబుతూ భావోద్వేగంతో ఇక మాట్లాడలేక లేచి వెళ్లిపోయారు.



## తిరుపతి కలెక్టర్ 'శెట్టిపల్లి' విధానం భేష్!

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** కలెక్టర్ల సదస్సులో భాగంగా తమ జిల్లాల్లో పాటించిన ఉత్తమ విధానాలపై కలెక్టర్లు ప్రజంటేషన్ ఇచ్చారు. 'శెట్టిపల్లి మోడల్ టౌన్‌షిప్' ప్రాజెక్టు గురించి తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వివరించారు. 'తిరుపతికి అత్యంత సమీపంలో ఉన్న గ్రామం శెట్టిపల్లి. సుమారు 636.38 ఎకరాల విస్తీర్ణమున్న ఈ గ్రామాన్ని 1948 చట్టం కింద ఇనామ్ ఎస్టేట్‌గా ప్రకటించి 1979లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తికాపోవడంతో అక్కడి వారికి ఎటువంటి చట్టపరమైన హక్కులు, పట్టాలు దక్కలేదు. ఐదు దశాబ్దాల పాటు ఎటువంటి చట్టబద్ధత లేకుండానే ఆ భూముల్లో క్రయవిక్రయాలు జరిగాయి. 2015-16లో ఈ భూములను సెక్షన్ 22ఏ కింద చేర్చడంతో రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 2024 జూలై నుంచి ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపింది. ల్యాండ్ పూలింగ్ విధానంలో భాగంగా సుమారు 223.63 ఎకరాలను లబ్ధిదారులకు కేటాయించి, 65 ఎకరాలను మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థకు అప్పగించాం. పర్యాటక శాఖకు 90 ఎకరాలు కేటాయించాం. అర్హులైన 823 మందికి కనీసం రెండు సెంట్ల స్థలం వచ్చేలా మొత్తం 2,111 ప్లాట్లను లేఅవుట్‌లో రూపొందించాం' అని కలెక్టర్ తెలిపారు. ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకూ తిరిగి సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకూ ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని చెప్పారు. రోజూ సగటున 200 ప్లాట్ల చొప్పున ఇప్పటికే 1,302 ప్లాట్ల రిజిస్ట్రేషన్ విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. శెట్టిపల్లి టౌన్‌షిప్ ద్వారా లబ్ధిదారులకు సుమారు రూ.1,100 కోట్ల విలువైన ఆస్తి సమకూరడంతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజుల మాఫీ ద్వారా రూ.16.25 కోట్ల మేర లబ్ధి చేకూరిందని తెలిపారు. పర్యాటక శాఖకు ఇచ్చిన 90 ఎకరాలతో ప్రభుత్వానికి 400 కోట్లు విలువైన ఆస్తి దక్కిందని వివరించారు. ఈ విధానం అద్భుతమని సీఎం చంద్రబాబు కొనియాడారు. అన్ని జిల్లాల కలెక్టర్లు దీన్ని అమలు చేయాలని సూచించారు.

## వ్యవసాయ కనెక్షన్లన్నింటికీ సోలార్ విద్యుత్

**కేంద్ర ప్రభుత్వ 'కుసుమ్' పథకంలో ఏర్పాటు**

**కేంద్రం నుంచి నిధులు పూర్తిగా రాకుంటే.. రాష్ట్రమే భరిస్తుంది**

**సోలార్ ప్యానల్ ఏర్పాటుతో వ్యవసాయానికి పగటిపూటే విద్యుత్**

**ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకూ ఏర్పాటు**

**కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు వెల్లడి**

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు కేంద్ర ప్రభుత్వ 'కుసుమ్' పథకం కింద సోలార్ విద్యుత్‌ను అందించేలా పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కేంద్రం నుంచి కుసుమ్ పథకం కింద నిధులు వచ్చినా.. రాకున్నా రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు ఉచిత సోలార్ విద్యుత్ అందిస్తుందని జిల్లా కలెక్టర్ల సదస్సులో గురువారం ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 22 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పంప్‌సెట్‌కూ సోలార్ ప్యానల్ అమర్చడం ద్వారా పగటిపూటే సౌర విద్యుత్తు అందుతుందని చెప్పారు. ఈ విధానంతో ఉచిత విద్యుత్తు పథకం అమలు సరళీకృతమవుతుందన్నారు. రాష్ట్రానికి కావాల్సినన్ని నిధులు కేంద్రం నుంచి రాకున్నా, సౌర ప్యానళ్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకూ సౌర విద్యుత్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్తు బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరక్కపోవడంతో సమస్యలు వస్తున్నాయన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వ కార్యాలయాలన్నీ సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు కూడా సౌరవిద్యుత్తుకు వెళ్లడం వల్ల నెలవారీ కరెంటు బిల్లులు చెల్లించే అవసరం ఉండదన్నారు.



# జగన్ అండ్ కో క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు.

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో రైల్వేజోన్ అంశాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదని ప్రశ్నించారు. ఈరోజు (శుక్రవారం) విశాఖపట్నంలో శ్రీభరత్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ అండ్ కోకు పరిపాలన అంటే ఏమీ తెలియదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయకపోయినా.. ప్రతిపక్షంలోకి వచ్చినప్పుడు మాత్రం అన్ని చేయాలని అంటారని ఎద్దేవా చేశారు.

జూన్ నుంచి రైల్వేజోన్ కార్యకలాపాలు..

జూన్ ఒకటి నుంచి రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. రైల్వేజోన్‌కు గెజిట్ నోటిఫికేషన్ రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రైల్వేజోన్ రావడమే కాదని.. విశాఖ డివిజన్ కూడా వచ్చిందని ప్రస్తావించారు. అభివృద్ధి అంటే ఏమిటో తెలియని పార్టీ వైసీపీ అని విమర్శించారు. జగన్ అండ్ కో క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతిదీ తామే తెచ్చామని వైసీపీ నేతలు గొప్పలు చెప్పుకొవడం విడ్డూరంగా ఉందని సెటైర్లు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీకి లక్ష కోట్ల ప్రాజెక్టులు వచ్చాయని ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు.

వాల్తేర్ డివిజన్ విశాఖ డివిజన్‌గా రూపాంతరం..

రైల్వేజోన్ ఏర్పాటు చేసేటప్పుడు అనేక అంశాల్లో జాగ్రత్తలు తీసుకుంటారని ఎంపీ శ్రీ భరత్ తెలిపారు. జోన్ రావడం వల్ల విశాఖపట్నం నుంచి పలు రైళు మొదలవుతాయని.. మరిన్ని రైళ్లను కేంద్రాన్ని అడగవచ్చని అన్నారు. తాత్కాలిక రైల్వేజోన్ జీఎం కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. రైల్వేమంత్రి అశ్విన్ వైష్ణవ్ ఈ కార్యాలయాన్ని సందర్శించారని అన్నారు. వాల్తేర్ డివిజన్ విశాఖ డివిజన్‌గా రూపాంతరం చెందిందని చెప్పారు. రాజమండ్రి - విశాఖ లైన్‌ను రూ.10వేల కోట్లతో నిర్మిస్తున్నారని తెలిపారు. రైల్వేలు, పోర్టులు అనుసంధానం జరిగితే రాష్ట్ర వాణిజ్యం మరింత అభివృద్ధి అవుతుందన్నారు. 90 శాతం పలు రాష్ట్రాలు కలిసిన ఏకైక జోన్.. దక్షిణ కోస్తా రైల్వేజోన్‌లో మాత్రమే ఉందని వివరించారు. రెన్యువల్ ఎనర్జీ, ఆర్సీలార్ స్టీల్ అనకాపల్లికి వచ్చాయని తెలిపారు. విశాఖలో నాన్ పొల్యూషన్ ఇండస్ట్రీ అభివృద్ధి అవుతుందన్నారు. విశాఖ గూగుల్ సమీపంలోనే స్థలాలు కావాలని అనేక సంస్థలు కోరుతున్నాయని



అన్నారు.

మరిన్ని పరిశ్రమలు వస్తాయి.. ఏపీలో డేటాసెంటర్లు మొదటి అడుగు మాత్రమేనని..

మరిన్ని పరిశ్రమలు వస్తాయని ఎంపీ శ్రీ భరత్ చెప్పుకొచ్చారు. పోలవరం త్వరగా పూర్తి అవుతోందని.. విశాఖకు పోలవరం ద్వారా నీళ్లు వస్తాయని తెలిపారు. 30 టీఎంసీల నీరు విశాఖకు వస్తుందని.. అందులో ఒక టీఎంసీ గూగుల్‌కి ఇస్తామన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వస్తే.. రాష్ట్రానికి ఆదాయం వస్తుందని.. భోగాపురంలో రెండువైపులా రాకపోకలు చేయొచ్చని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వద్ద నాలుగు పెద్ద హోటల్స్ వస్తున్నాయని వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి విశాఖ నుంచి బెంగళూరు వారానికి ఒకసారి సర్వీస్ ఉందని.. ఇప్పుడు రోజు నడిపే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. తనకు రాజకీయం కంటే విశాఖనగర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మొన్న వచ్చిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధించిందని చెప్పుకొచ్చారు. ఈ ఫలితాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో పశ్చిమబెంగాల్‌కు పూర్వ వైభవం వస్తుందని భావిస్తున్నానని అన్నారు. తమిళనాడులో టీవీకే అధినేత విజయ్ అత్యధిక స్థానాలు సాధించినందుకు ఎంపీ శ్రీ భరత్ అభినందనలు తెలిపారు.

## అన్నదాతకు ఆసరాగా అగ్రిటెక్.. ఎరువుల సరఫరాకు ప్రత్యేక పోర్టల్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** రాష్ట్రంలో వ్యవసాయాన్ని పూర్తిగా డిజిటల్ బాట పట్టించేందుకు వ్యవసాయ శాఖ అగ్రిటెక్ సేవలను విస్తృతం చేసింది. వ్యవసాయ రంగం బలోపేతానికి సీఎం చంద్రబాబు నిర్దేశించిన పది సూత్రాల్లో అగ్రిటెక్ ఒకటి. డిజిటల్ సేవలపై రైతులకు అవగాహన కల్పించడం, వాటిని అందుబాటులోకి తేవడం, వాటి వినియోగం ద్వారా మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్(ఏపీఏఐఎంఎస్) అనే కొత్త యాప్‌ను వ్యవసాయ శాఖ రైతులకు అందుబాటులోకి తెచ్చింది. 'ఏపీఎయిమ్స్-2.0' యాప్‌ను రైతులు తమ మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంతోపాటు ఉపగ్రహ చిత్రాల ద్వారా పంటల ఆరోగ్యం, రియల్‌టైమ్‌లో వాతావరణ సమాచారం, మార్కెట్ ధరలు, కిసాన్ డ్రోన్ సేవలు, యంత్రపరికరాల సేవలను తేలిగ్గా తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది. జాతీయ స్థాయిలో ఐఎఫ్ఎంఎస్ పోర్టల్‌తో అనుసంధానం చేస్తూ, కొత్త డిజిటల్ విధానాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ తీసుకొచ్చింది. ఈ విధానంలో రైతులు తమకు కావాల్సిన ఎరువుల్ని ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. ప్రతి రైతుకు గరిష్ఠంగా 50 బస్తాల ఎరువులు అందేలా ఈ టెక్నాలజీ పని చేస్తుంది. ఈ అధునాతన డిజిటల్ సేవలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు కావటానికి రైతుసేవా కేంద్రాల్లో పని చేసే సహాయకులకు ప్రత్యేకంగా ఆర్ఎ?సకే అసిస్టెంట్స్ మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశారు. ఈ యాప్ వాడకంలో గత 30 రోజుల్లో విశాఖ, అనకాపల్లి, తిరుపతి జిల్లాల సిబ్బంది 96 శాతం లాగిన్స్‌తో ఉత్తమ పనితీరు కనబర్చారు.

# ఆర్‌సీ, డీఎల్ కార్డుల జారీ ఇంకెన్నేళ్లకు?

**వైసీపీ ప్రభుత్వంలో 'వివాదం'తో ఆపేసిన రవాణా శాఖ**

**2024లో జారీ మళ్లీ మొదలు**

**ఇంకా 30 లక్షల కార్డులు పెండింగ్**

**వాటి కోసం వాహనదారుల నుంచి రూ.60 కోట్లు వసూలు**

**క్రైం కౌంటర్ న్యూస్ మే 08:** సీఎం ఆదేశాలిచ్చినా మీనమేషాలుఆంధ్రప్రదేశ్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, హెవీ వాహనాలు కొనుగోలు చేసే యజమానులతో పాటు సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయ విక్రయాల్లో యజమాని పేరు మారుస్తూ ఆర్టీఏ నుంచి ఆర్‌సీ కార్డు పోస్టు ద్వారా ఇంటికి పంపేవారు. వీటికి తోడు డ్రైవింగ్ టెస్ట్ పాసైనవారికి శాశ్వత డీఎల్ కూడా కార్డు రూపంలో జారీ చేసేవారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో డబ్బులు వసూలు చేసినా ఆర్టీఏ కార్డులు ఇవ్వలేదు. అందుకు కారణం అప్పటి వరకూ ప్లాస్టిక్ కార్డులు సరఫరా చేసిన కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించక పోవడమే. అప్పట్లో వాహనదారులు గట్టిగా నిలదీయడంతో మరో కాంట్రాక్టరుకు అప్పగిద్దామంటూ రవాణా శాఖ 2023లో టెండర్ ప్రకియ ప్రారంభించింది. తన అనుచరుడికి కాంట్రాక్టు దక్కించుకోవడానికి ఒక మంత్రి నుంచి ఒత్తిళ్లు రావడంతో అధికారులు టెండర్ ప్రక్రియ ఆపేశారు. అదే సమయంలో వాహనదారులు, డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్ల నుంచి కార్డు కోసం రూ.235 వసూలు చేయడం ఆపేసింది. ఆన్‌లైన్ నుంచి ఆర్‌సీ, డీఎల్(పేపర్) డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రవాణా శాఖపై సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు ఆరా తీయడంతో కార్డుల జారీ ఆగిపోయిన విషయం చర్చకొచ్చింది. కొత్త కార్డులు చిప్‌తో కూడినవి జారీ చేయాలని సీఎం సూచించడంతో చిప్ రీడ్ చెయ్యాలంటే మళ్లీ రీడర్లు కొనుగోలు చేసి ఎంవీఐలు, ట్రాఫిక్ పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుందని.. క్యూఆర్ కోడ్‌తో ఉన్నవి జారీ చేస్తే కేంద్ర ప్రభుత్వ 'వాహన్, పరివాహన్' పోర్టల్‌తో లింకయ్యేందుకు అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. అలాగే చేయాలంటూ సీఎం ఆదేశాలివ్వడంతో 2024 అక్టోబరు 1 నుంచి వాహనదారులు, డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్ల నుంచి రవాణా శాఖ రూ.235 వసూలు చేస్తున్నా కానీ 2026 మేనాటికి



కూడా కార్డులు జారీ చేయకుండా దాట వేస్తోంది.

35 లక్షల కార్డులు పెండింగ్..

వైసీపీ ప్రభుత్వంలో డబ్బులు వసూలు చేసి జారీ చేయాల్సిన కార్డులతో పాటు కూటమి ప్రభుత్వంలో పెండింగ్ ఉన్నవి కలిపి సుమారు 35 లక్షల డీఎల్, ఆర్‌సీ కార్డులు జారీ చేయాల్సి ఉంది. రవాణా శాఖ ఏపీటీఎస్‌కు టెండర్ పిలిచే ప్రక్రియ అప్పగించింది. ఒక్కో ప్లాస్టిక్ కార్డు క్యూఆర్ కోడ్‌తో తయారు చేసి ఇవ్వాలంటే కనీసం రూ.72 అవుతుందని అంచనాకు వచ్చారు. టెండర్‌లో మాత్రం రూ.50గా నిర్ణయించి పిలుద్దామని రవాణా శాఖ ప్రతిపాదించగా ఏపీటీఎ?సలోని ఒక అధికారి.. అంత ఎందుకు.. రూ.30 చాలంటూ కుదించినట్లు తెలిసింది. ఆర్‌సీ కార్డు కోసం వాహనదారుల నుంచి రూ.200 వసూలు చేస్తుండగా కనీసం రూ.50 అయినా కాంట్రాక్టరుకు చెల్లించకపోతే సరఫరాకు ఎవరు ముందుకు వస్తారనే ప్రశ్న వినిపిస్తోంది. కార్డు ఇంటికి చేర్చేందుకు పోస్టల్ చార్జీ రూ.35 వసూలు చేస్తుంటే, కార్డు ఖరీదు అంతకన్నా తక్కువకు సరఫరా చేయడానికి ఎవరు ముందుకొస్తారని అంటున్నారు. ఏడాదికి సగటున 30లక్షల కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని, వాటి కోసం ప్రజల నుంచి రూ.60కోట్లు వసూలు చేసి వాటి సరఫరా దారుకు రూ.15కోట్లు కూడా ఖర్చు చేయలేక పోతే సమస్య ఎలా తీరుతుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# సినిమా



## ఇప్పుడున్న హీరోలలో ఆ హీరో అంటే చాలా ఇష్టం.

టాలీవుడ్ ఇండస్ట్రీలో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన హీరోయిన్ జయ ప్రద. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా తనదైన ముద్ర వేసిన ఆమె.. ఆతర్వాత సహాయ నటిగా పలు చిత్రాల్లో నటించింది. కమల్ హాసన్, రజినీకాంత్ వంటి హీరోలతో నటించిన ఆమె.. గతంలో ఓ ఇంటర్వ్యూలో జయ ప్రద మాట్లాడుతూ.. వీరంతా కె. బాలచందర్ స్కూల్ నుండి వచ్చినవారే అని ఆమె గుర్తు చేసుకున్నారు. ఒకే సమయంలో పరిశ్రమలోకి రావడం, ముగ్గురూ ఉన్నత స్థానాలకు చేరుకోవడం విశేషమని పేర్కొన్నారు. అలాగే బాలకృష్ణతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ, ఆయన అంటే తనకు చాలా ఇష్టమని జయప్రద అన్నారు.బాలయ్య మనసు చాలా మంచిదని, ఏ విషయాన్నైనా మొహమాటం లేకుండా ముక్కుసూటిగా మాట్లాడతారని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ అమోఘమని, అంత వేగంగా డైలాగులు చెప్పడానికి తనకు చాలా సమయం పడుతుందని అన్నారు. వారిద్దరూ కలిసి నటించిన 'మహారథి' సినిమా పెద్ద హిట్ అయిందని, మళ్ళీ అలాంటి పవర్ ఫుల్ పాత్రలు చేయాలని ఉందని తెలిపారు. తన జీవితంలో మర్చిపోలేని ఒక సంఘటనను వివరించారు. ఒకసారి ఆమె రాజమండ్రి నుండి వస్తున్నప్పుడు, భారీ వర్షాల వల్ల రైలు పట్టాలు కొట్టుకుపోయాయి. దాదాపు ప్రమాదం జరగాల్సిన రైలు తృటిలో తప్పించుకుంది. మూడు రోజుల పాటు తిండి, నీరు లేక రైలులోనే చిక్కుకుపోయారు. ఆ సమయంలో తన కుటుంబ సభ్యులు కూడా తనతో ఉన్నారని, బయట వరద నీరు ఎక్కువగా ఉండటం చూసి చాలా భయం వేసిందని ఆమె చెప్పారు.చివరకు మూడవ రోజు ఒక రైల్వే అధికారి తనకు అన్నం, పప్పు తెచ్చి ఇచ్చారని, ఆ ఆకలి సమయంలో అది అమృతంలా అనిపించిందని గుర్తు చేసుకున్నారు. తన కెరీర్‌లో 'అంతులేని కథ' సినిమా చాలా ప్రత్యేకమైనదని ఆమె పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలోని ఆడపిల్ల, తల్లిదండ్రులు కోరుకునే గొప్ప పాత్ర అది. మొదట ఆ పాత్రను చూసి తాను చేయగలనా అని భయపడ్డానని, కానీ బాలచందర్ గారు తన గెటప్ మార్చి, పెద్దరికం వచ్చేలా జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఆ సినిమాలో తన కుటుంబం కోసం ఒక యువతి చేసే త్యాగం నేటికీ ఎందరికో స్ఫూర్తిదాయకమని, ఆ సినిమా పాటలు వింటే ఇప్పటికీ కళ్ళలో నీళ్లు తిరుగుతాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



## షుగర్ ఉన్నవాళ్లు పెరుగు తింటే ఏమవుతుంది..?

మండుటెండలో చల్లటి పెరుగుతో భోజనం ముగించడం భారతీయులకు ఒక సంప్రదాయం. కానీ మధుమేహం అనే మాయదారి రోగం మన దేశంలో ఒక నిశబ్ద మహమ్మారిలా విస్తరిస్తున్న వేళ, మనం తినే ప్రతి ముద్దపై అనుమానం కలగడం సహజం. ముఖ్యంగా పెరుగు విషయంలో.. దీనివల్ల షుగర్ పెరుగుతుందా?, మజ్జిగ తాగొచ్చా?, మార్కెట్లో దొరికే పెరుగు మంచిదేనా?" వంటి ప్రశ్నలు ప్రతి మధుమేహ రోగి మదిలో మెదులుతుంటాయి. ఈ గందరగోళానికి చెక్ పెడుతూ, ఆరోగ్య నిపుణులు కీలక విషయాలు వెల్లడించారు.పెరుగు మధుమేహానికి ఎలా ఔషధమవుతుంది..?

నిపుణుల పరిశోధనల ప్రకారం.. సహజసిద్ధమైన పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఒక అద్భుతమైన ఆహారం. పెరుగులో ఉండే లాక్టోబాసిల్లస్ వంటి మంచి బ్యాక్టీరియా మన జీర్ణవ్యవస్థను శుద్ధి చేస్తుంది. కడుపులో మంటను తగ్గించి, జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. మన శరీరంలో జీర్ణక్రియ ఎంత మెరుగ్గా ఉంటే, ఇన్సులిన్ సెన్సిటివిటీ అంత బాగుంటుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పెరుగు యొక్క గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అంటే ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెరను ఒక్కసారిగా పెంచదు. నెమ్మదిగా శక్తిని విడుదల చేయడం వల్ల డయాబెటిస్ రోగులకు ఇది సురక్షితం.

ఫ్లేవర్డ్ యోగర్ట్

మనం సూపర్ మార్కెట్లలో చూసే అందమైన కప్పుల్లో లభించే స్ట్రాబెర్రీ, మ్యాంగో లేదా వెనిలా ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు మధుమేహ రోగులకు నిజమైన శత్రువులు. ఈ పెరుగులో ఆ పండు తక్కువ, చక్కెర, రసాయనాలు ఎక్కువ ఉంటాయి. ఇవి చూడటానికి ఆరోగ్యకరంగా అనిపించినా, ఒక్క కప్పు తింటేనే రక్తంలో షుగర్ లెవెల్స్ అమాంతం పెరిగిపోతాయి. ఎప్పుడూ ఇంట్లో తోడుపెట్టిన స్వచ్ఛమైన ఆవు పాలు లేదా వెన్న తీసిన గేదె పాల పెరుగునే వాడాలి.

బరువును అదుపులో ఉంచే అస్త్రం

మధుమేహం ఉన్నవారు ఎదుర్కొనే అతిపెద్ద సమస్య అధిక బరువు. బరువు పెరిగే కొద్దీ షుగర్ లెవెల్స్ పెరగడం గ్యారెంటీ. పెరుగులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి తిన్నప్పుడు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. దీనివల్ల మాటిమాటికీ చిరుతిళ్లు తినాలనే కోరిక తగ్గుతుంది. బరువును అదుపులో ఉంచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు.

పెరుగును ఎలా తీసుకుంటే మంచిది

చాలా మంది పెరుగులో పంచదార లేదా బూందీ వేసుకుని తింటారు. ఇది మధుమేహ రోగులకు ఏమాత్రం మంచిది కాదు.



మిరియాలు, జీలకర్ర: వేయించి చితకడు మిరియాల పొడి లేదా వేయించిన జీలకర్ర పొడి కలుపుకోవడం వల్ల రుచితో పాటు జీర్ణశక్తి పెరుగుతుంది.

కూరగాయల రాయితా: పెరుగులో ఉల్లిపాయలు, కీర దోసకాయ లేదా టమోటా ముక్కలు కలిపి రైతా లాగా తీసుకోవడం వల్ల ఫైబర్ అదనంగా అందుతుంది. ఇది షుగర్ నియంత్రణకు మరింత మేలు చేస్తుంది.

సరైన సమయం: రాత్రి పూట కంటే మధ్యాహ్న భోజనంలో పెరుగు తీసుకోవడం శ్రేయస్కరం.

మజ్జిగ -- షుగర్ రోగుల సహజ పానీయం

మీకు పెరుగు తినడం భారంగా అనిపిస్తే, దానిని చిలికి మజ్జిగ రూపంలో తీసుకోవచ్చు. మజ్జిగ మన శరీరాన్ని చల్లబరచడమే కాకుండా, హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో షుగర్ లెవెల్స్ హెచ్చుతగ్గులు కాకుండా మజ్జిగ రక్షణ కవచంలా పనిచేస్తుంది. మధుమేహం ఉన్నంత మాత్రాన మీకు ఇష్టమైన పెరుగును వదులుకోవాల్సిన అవసరం లేదు. కేవలం పంచదార లేని, ఇంట్లో తయారుచేసిన తాజా పెరుగును సరైన పరిమాణంలో తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి వరమవుతుంది.

(గమనిక : ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇందులో పేర్కొన్న ఆహార నియమాలు వివిధ అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. వీటిని పాటించే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.)

## రాత్రిళ్లు పుల్లని ఆహారాలు ఎందుకు తినకూడదో తెలుసా?



సూర్యాస్తమయం తర్వాత పుల్లని ఆహారం తినకూడదని ఇంట్లో పెద్దవాళ్లు చెబుతుంటారు. చాలామంది దీనిని పాతకాలపు మూఢనమ్మకంగా కొట్టిపారేస్తారు. నిజానికి ఈ నిషేధం వెనుక ఆధునిక పోషకాహార శాస్త్రం, ఆయుర్వేద ఆరోగ్య రహస్యం దాగి ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పుల్లని ఆహారాలు సహజంగా ఆమ్ల గుణాన్ని కలిగి ఉంటాయి. ఇది కడుపు సమతుల్యతను దెబ్బతీయడంలో చాలా సమర్థవంతంగా ఉంటుంది. నిద్రపోవడానికి ముందు వాటిని తినడం వల్ల కడుపులో ఆమ్ల స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా గుండెల్లో మంట, ఎసిడిటీ సమస్యలు తలెత్తుతాయి. రాత్రిపూట పుల్లని ఆహారం తినడం వల్ల శరీరంలో శ్లేష్మం లేదా కఫం ఏర్పడే ధోరణి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతుంది. దీని ఫలితంగా అకస్మాత్తుగా జలుబు, దగ్గు లేదా ఆయాసం వంటి అసౌకర్యాలు కలిగే ప్రమాదం ఉంది. ముక్కు దిబ్బడ, ఉదయాన్నే అలసటగా అనిపించడానికి కూడా ఇదొక ప్రధాన కారణం.కఠినమైన ఆహార నియమాలను పాటిస్తూ బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి రాత్రిపూట పుల్లని ఆహారం తినకపోవడమే మంచిది. పుల్లని సూప్‌లు లేదా వెనిగర్ ఆధారిత ఆహారాలు శరీరంలో నీటిని నిలుపుకొని, బరువు పెరగడానికి దారితీస్తాయి. కాబట్టి మీ డైట్ చార్ట్‌లో రాత్రిపూట పుల్లని ఆహారాన్ని చేర్చుకోకపోవడమే బెటర్. పగటిపూట మన శరీరం ఎంత చురుకుగా ఉన్నప్పటికీ, సూర్యాస్తమయం తర్వాత మన జీవక్రియ నెమ్మదిస్తుంది. ఈ సమయంలో ఆహారాన్ని జీర్ణం చేయడానికి జీర్ణరసాలు పగటిపూట ఉన్నంత బలంగా ఉండవు. ఫలితంగా రాత్రిపూట తినే పుల్లని ఆహారం జీర్ణం కావడం కంటే ఎక్కువ అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

నిద్రపోయే ముందు ఏదైనా తినడం వల్ల మీ శరీరానికి అకస్మాత్తుగా శక్తి లభిస్తుంది. నిద్రలో శరీరానికి ఈ అదనపు శక్తి అవసరం లేదు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. ఈ అదనపు ఉత్తేజం మీ మెదడు విశ్రాంతి తీసుకునే సామర్థ్యానికి అంతరాయం కలిగించి, నిద్రపోవడాన్ని కష్టతరం చేస్తుంది. మీకు పుల్లని ఆహారం తినాలనిపిస్తే మధ్యాహ్నం లేదా భోజనంతో పాటు తినడం ఉత్తమం. ఆరోగ్యకరమైన శరీరం, మంచి నిద్ర కోసం, పడుకోవడానికి కనీసం మూడు గంటల ముందు అన్ని రకాల బరువైన ఆహారాలకు దూరంగా ఉండాలనే విషయం గుర్తుంచుకోవాలి. రాత్రిపూట మీరు తీసుకునే సరైన ఆహారమే మీ భవిష్యత్తు శ్రేయస్సును నిర్ణయిస్తుంది.

## శ్రేయస్ అయ్యర్ వర్సెస్ శుభ్‌మన్ గిల్.

భారత టీ20 క్రికెట్‌లో ఇప్పుడు ఒకే ఒక ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది.. తదుపరి కెప్టెన్ ఎవరు? 2028 టీ20 వరల్డ్ కప్, అదే ఏడాది జరిగే ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టింది. ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కొత్త రక్తాన్ని ఎక్కించాలని బోర్డు భావిస్తోంది. ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్. మరి ఈ ఇద్దరిలో టీమిండియా పగ్గాలు చేపట్టే సత్తా ఎవరికి ఉంది? గణాంకాలు ఏం చెబుతున్నాయి? ఒకసారి వివరంగా తెలుసుకుందాం.

కెప్టెన్సీ అనుభవం గురించి మాట్లాడితే శ్రేయస్ అయ్యర్ చాలా ముందున్నాడు. 2018-19 నుండే అతను కెప్టెన్సీ పాఠాలు నేర్చుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌ను విజయవంతంగా నడిపించడమే కాకుండా, కోల్‌కతా నైట్ రైడర్స్ కు టైటిల్ కూడా అందించాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును కూడా నడిపించిన ఘనత అయ్యర్ సొంతం. గిల్ ఐపీఎల్?లో అడుగుపెట్టినప్పుడే అయ్యర్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. కాబట్టి ప్రెజర్ హ్యాండిల్ చేయడంలో అయ్యర్‌కు తిరుగులేదు.

మరోవైపు శుభ్‌మన్ గిల్ భారత క్రికెట్ ప్రిన్స్?గా ఎదుగుతున్నాడు. గిల్ గతేడాదే టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్ అయ్యాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌ను 2-2తో డ్రా చేయడంలో గిల్ కెప్టెన్సీని చాలా మంది మెచ్చుకున్నారు. అయితే, కొందరు విమర్శకులు గిల్ ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ స్పిన్నర్ అశ్విన్ వంటి వారు గిల్ బౌలర్లను సరిగ్గా వాడుకోవడంలో ఇంకా మెరుగుపడాలని సూచించారు. వైట్ బాల్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ చేతిలో ఓటములు గిల్ కెప్టెన్సీ రికార్డుపై కొంచెం మచ్చగా మిగిలాయి.

గణాంకాలను పరిశీలిస్తే.. ఐపీఎల్ లో శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ కు 36 మ్యాచ్‌ల్లో నాయకత్వం వహించి 20 విజయాలు అందుకున్నాడు. అతని విన్నింగ్ పర్సెంటేజ్ 55.55%. అదే శ్రేయస్ అయ్యర్ విషయానికి వస్తే, అతను ఢిల్లీ, కేకేఆర్, పంజాబ్ జట్ల తరపున మొత్తం 97 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేశాడు. ఇందులో 54 విజయాలతో 58.51% విన్నింగ్ రేటు కలిగి ఉన్నాడు. ఈ లెక్కల ప్రకారం శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా గిల్ కంటే మెరుగైన ఫలితాలు ఇచ్చాడు.




శుభ్‌మన్ గిల్ భవిష్యత్తు కెప్టెన్‌గా ఎదగడంలో సందేహం లేదు. అతను ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నాడు. అయితే 2028 వంటి మెగా టోర్నమెంట్ల కోసం తక్షణమే ఒక పటిష్టమైన కెప్టెన్ కావాలంటే శ్రేయస్ అయ్యర్ సరైన ఎంపికగా కనిపిస్తున్నాడు. అయ్యర్ కి ఉన్న అనుభవం, వ్యూహాలు టీ20 ఫార్మాట్‌లో జట్టుకు బాగా కలిసొస్తాయి. మరి బీసీసీఐ సంప్రదాయ పద్ధతిలో అనుభవానికి ప్రాధాన్యత ఇస్తుందో లేక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గిల్‌కు పట్టం కడుతుందో వేచి చూడాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.